www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
బుధవారం 12 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 282 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):**




ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ పరీక్షలకు 46 శాతం మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే సగానికి సగం మంది మాత్రమే గ్రూప్-2 పరీక్షలను రాశారు. 2024 డిసెంబర్ 15, 16న పరీక్షలు నిర్వహించారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఫిల్మ్ డెవలప్ మెంట్ చైర్మన్ దిల్ రాజు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:**



2 లో..

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ







**ములుగు,మార్చి11( వెలుతురు):** తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల 2 లో..

## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

- అత్యున్నత పురస్కారంతో సత్కారం



**న్యూఢిల్లీ,మార్చి11( వెలుతురు):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ప్రస్తుతం మారిషస్ పర్యటనలో ఉన్న మోదీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. 2 లో..

## తొందర ఎందుకు రామన్న

- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 11:** నాలుగు సార్లు ఎమ్మెల్యే మంత్రిగా పనిచేసిన జోగు రామన్న అదిలాబాద్ అభివృద్ధికి ఏమీ చేయకపోయినా... ఏడాదికే నేనేమీ చేయలేదని అనడం ఎంతవరకు సమంజసమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నాలుగు సార్లు నిన్ను నమ్మి గెలిపించిన కనీసం ఒక పని కూడా చేయలేలేదు అని ఆయన అన్నారు 2 లో..

## నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం



**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్ణుదేవ్ 2 లో..

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి




**న్యూఢిల్లీ,మార్చి11( వెలుతురు):** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు, హైవేల కోసం గడ్కరీతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సంగారెడ్డి – భువనగిరి – చౌటుప్పల్ వరకు ఆర్‌ఆర్‌ఆర్ టెండర్ల 2 లో..

## నూతనంగా ఎన్నికైన ఏ ఎం వీ ఐ లకు నియామక పత్రాలను అందించిన రవాణా శాఖ మంత్రి




(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:** హైదరాబాద్ నగరంలోని రాజా బహుదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ లో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన AMVI (అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్) శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2 లో..

## నేను అసెంబ్లీకి వస్తున్నా.. అంతా సిద్ధం కండి

- అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
- ప్రభుత్వ తీరును సహేతుకంగా ఎండగడదాం
- బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు




**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీలో సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశాల్లో మాట్లాడే 2 లో..

## టీటీడీ దర్శనాలపై ఏపీ సీఎం చంద్రబాబుకి లేఖ రాసిన తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**




తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడి దర్శనం కోసం సిఫార్సు లేఖల వ్యవస్థను తిరిగి తీసుకువచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సురేఖ.
చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న ఈ మంచి నిర్ణయానికి తెలంగాణ ప్రజా ప్రతినిధులందరికీ ఉపయోగపడుతుందని, వారందరి తరపున తాను ఏపీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వెల్లడి అయితే, తెలంగాణ నుండి తిరుమలను సందర్శించే భక్తుల సంఖ్య ఈ మధ్య బాగా పెరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా, తెలుగు ప్రజల భక్తి... ముఖ్యంగా తెలంగాణ ప్రజల భక్తి తిరుమల తిరుపతి 2 లో..

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

- గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం
- అత్యాచారాలు చేసి తప్పించుకోవడం కుదరదు
- ఆడబిడ్డలకు రక్షణగా శక్తియాప్ తీసుకొచ్చాం
- వివేకా హత్య వెనక అసలు కోణం అప్పడు అర్థం కాలే
- తానెప్పడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించను
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

**అమరావతి,మార్చి11( వెలుతురు):** ఆడ బిడ్డలపై అత్యాచారం చేసిన వారు ఇకపై తప్పించుకోలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. రాష్ట్రంలో మత విద్వేషాలు లేని వాతావరణం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ముఠాల కుమ్ములాటలు..ఇక చెల్లవని..రాష్ట్రంలో రౌడీలు ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. రౌడీయిజం చేసి తప్పించుకుంటా మంటే కుదరదన్నారు. భూ వివాదాల తోపాటు భూ కబ్జాలు భయంకరంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే భూ కబ్జాలపై ప్రత్యేక చట్టలున్నాయని.. అవి గుజరాత్ అమలు చేస్తోందన్నారు. భూ కబ్జాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా పకడ్బందీ చట్టాలు తీసుకు వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం సీఎం



చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడుతూ.. తాను సైతం ఎన్నికల హడావుడిలో ఉండి వైఎస్ వివేకా హత్యపై అర్థం కానీ పరిస్థితి నెలకుందని వివరించారు. హోమ్ మంత్రి, ఉన్నతాధికారులు, డిజిపి ఇంతమంది ఉండి కూడా వైఎస్ వివేకా హత్య అర్థం కాలేదన్నారు. తామంతా తొలుత గుండెపోటు అనుకున్నామని చెప్పారు. వైఎస్ వివేకా కుమార్తె వైఎస్ సునీత పోస్ట్ మార్టం నిర్వహించాల న్నారు. కాబట్టి అసలు విషయం తెలిసిందని చెప్పారు. నా చేతిలో కత్తి ఫొటో పెట్టి.. నారా సుర రక్త చరిత్ర అని రాయించారన్నారు. తన రాజకీయ జీవితంలో హత్య రాజకీయాలు లేవని 2 లో..

## రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



**అమరావతి,మార్చి11( వెలుతురు):** రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలను ప్రతిపాదించామని శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ వెల్లడించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొంటుం టారని.. వారి 2 లో..

## అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

- సమస్యలపై నిలదీస్తే అణచివేస్తారా?
- మీడియా సమావేశంలో మండిపడ్డ షర్మిల



**విజయవాడ,మార్చి11( వెలుతురు):** అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆరోపించారు. ఈ సందర్భంగా 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఫిల్మ్ డెవలప్ మెంట్ చైర్మన్ దిల్ రాజు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో మంగళ వారం రాత్రి తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. గద్దర్ తెలంగాణ చలనచిత్ర పురస్కారాల విధివిధానాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదించిన నేపథ్యంలో దిల్ రాజు కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగానికి ప్రాధాన్యం ఇస్తుందని సీఎం తెలిపారు, అలాగే గద్దర్ అవార్డుల ను అత్యంత ప్రాధాన్యత గా తీసుకుని అవార్డులు ఇస్తామని ప్రకటించారు,

## తొందర ఎందుకు రామన్న

కేంద్రం ట్రైబల్ యూనివర్సిటీ మంజూరు చేస్తే అదిలాబాదులో ఏర్పాటు చేయించలేకపోయావు పత్తి బాగా పండుతుందని పత్తి మార్కెట్ కి అవకాశాలు ఉన్నాయని సర్వేల్లో తేలితే కేంద్రం టెక్స్టైల్స్ పరిశ్రమ మంజూరు చేస్తే ఎవరితో లాలూచీపడ్డవో కానీ అది కూడా ఆదిలాబాద్ కు రాకుండా పోయిందని ఆయన విమర్శించారు ఎమ్మెల్యేగా లేకపోయినా నేను 2017 లో ఆర్యూబి మంజూరు చేయిస్తే కనీసం రాష్ట్రానికి సంబంధించిన వాటాను కట్టించలేకపోవడంతో ఇప్పటివరకు పనులు పెండింగ్లో ఉన్నాయని ఆయన అన్నారు చివరికి నేనే చొరవ చూపి రాష్ట్ర వాటా సైతం కేంద్రమే చెల్లించేలా ఒప్పించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు అదిలాబాద్ నుంచి ఆర్మూర్ లైను కూడా గత బారాస ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పెండింగ్లో ఉండిపోయింది అన్నారు ఇతరులను విమర్శించే ముందు రామన్న ఆదిలాబాద్ కు చేసిందేమీ లేదని ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన సూచించారు బిజెపి నాయకులు తదితరులున్నరు..

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హోలీకి పది రోజులే ఉంది. ఈ సారి హోలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

## నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు ప్రకటించారు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. ఎస్సీ వర్గీకరణ, బిసి బిల్లులతో పాటు అంశాలు చర్చకు రానున్నాయి. కెసిఆర్ తొలిరోజు హాజరవుతారని ఇప్పటికే కెటిఆర్ సమాచారం ఇచ్చారు. అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిరసనలు, ర్యాలీలు, ధర్నాలకు పోలీసులు అనుమతులు నిరాకరించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఇప్పటికే అన్ని శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం, మంత్రుల సమావేశం జరిగింది. ఆయా శాఖలకు బడ్జెట్ లో నిధుల కేటాయింపుపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈనెల 19 లేదా 20న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనున్నారు. ఈసారి మూడు లక్షల 20 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టేఅవకాశం ఉంది. మార్చి 29 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగించనున్నట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముందు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహం పై ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ పై చర్చ లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని నిర్ణయించారు. ఆరు గ్యారెంటీలకు బ్జడెట్ కేటాయింపులపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిన ఘటన పై ప్రభుత్వ తప్పిదం ఉందంటూ ఎత్తి చూపాలన్నారు. కాళేశ్వరం రిపేర్ చేయక పోవడంతోనే పంటలు ఎండుతున్నాయి అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. రాష్ట్రం లోని వివిధ అంశాలపై వాయిదా తీర్మానాలు ఇచ్చి.. వాటిపై చర్చ కు గట్టిగా పట్టు పట్టాలని ఎమ్మెల్యే లకు కేసీఆర్ సూచించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బడ్జెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు.

## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

పక్రియ పూర్తయింది. దాదాపు 95శాతం భూ సేకరణ కూడా పూర్తయింది. రూ.వెయ్యి కోట్లతో 12 ఆర్వోబీలు కూడా మంజూరు చేశారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి ఆరు లేన్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని గడ్కరీ ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు రోడ్డు విస్తరణ ఆలస్యమవుతున్నందున.. గుడిమల్కాపూర్ నుంచి విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీగా విభజించి టెండర్లు పిలవాలని అధికారులను గడ్కరీ ఆదేశించారు. 62 కి.మీ మేర శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు' అని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

## టీటీడీ దర్శనాలపై ఏపీ సీఎం చంద్రబాబుకి లేఖ రాసిన తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వేంకటేశ్వరుడిపై తగ్గలేదని మంత్రి నొక్కి చెప్పారు. ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తిరుపతి దేవుడి దర్శనం కోసం సిఫార్సు లేఖలు ఇవ్వడానికి అనుమతించబడినందుకు తాము సంతోషంగా ఉన్నామని చెప్పారు. అయితే, టీటీడీ అధికారులు గౌరవ ఏపీ ముఖ్యమంత్రి గారి ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదని చంద్రబాబుకి నివేదించారు. దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు, తిరుమల వేంకటేశ్వరుడి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంపై తీవ్ర గందరగోళం నెలకొంటుందని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు. ఈ విషయాన్ని వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి, సదరు ఆదేశాలను సక్రమంగా పాటించేలా టిటిడి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తమరి జోక్యం తెలంగాణకు చెందిన చాలా మంది భక్తులలో ఆనందాన్ని నింపుతుందని నివేదించారు. ఈ విషయమై ఏపీ ముఖ్యమంత్రి గారు సత్వరమే చర్యలు తీసుకోవాలని లేఖలో మంత్రి సురేఖ కోరడం జరిగింది.

# నూతనంగా ఎన్నికైన ఏ ఎం వీ ఐ లకు నియామక పత్రాలను అందించిన రవాణా శాఖ మంత్రి



ప్రారంభించారు,ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ అకాడమీ లో మంగళ వారం నుండి జూలై 9 వరకు శిక్షణ పొందనున్న AMVI లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు ,డిప్యూటీ డైరెక్టర్ నర్మదా , కొత్తగా నియమకమైన AMVI లు, నూతనంగా ఎంపికై నియామకాలు పొంది రవాణా శాఖ కు గొప్ప పేరు తేవాలని శిక్షణ పొందడానికి వచ్చిన AMVI లకు అభినందనలు , శు భాకాంక్షలను మంత్రి తెలిపారు, తరగతుల ఇప్పటికే ప్రారంభం అయ్యాయి.భవిష్యత్ లో మీరంతా సమర్థవంతంగా పేరు తేవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది,గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేది ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుంది,ఫీల్డ్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు, రవాణాశాఖగౌరవాన్నికాపాడుతుంది ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ కంటిన్యూ చేయాలన్నారు,మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలి,ఫిట్నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నమా లేదా అనే విధంగా పని చేయవద్దు . ఈ శిక్షణ ద్వారా ప్రేమ ఆప్యాయత , కటినృత ఉండాలన్నారు,ఇది కంటిన్యూ చేస్తే మీకు భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు రావు,రవాణా శాఖ మంచి పేరు తీసుకురండి రవాణా శాఖ డిపార్ట్మెంట్ కి మొదటిసారి లోగో తయారు చేశామనీ తెలిపారు,మీకు వాహనాలు వస్తున్నాయి.దానిపై డిపెర్టమెంట్ లోగో ఉంటుంది, రవాణా శాఖ రూల్స్ పాటించని వారు మన వాహనాలు చూసిన మన లోగో ను చూసిన భయపడాలని పొన్నం ప్రభాకర్ అన్నారు,నియమ నిబంధనలకు లోబడి పని చేయండి వారికి సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు తదితర కంపిటిషన్ పెట్టండి,ఈ ట్రైనింగ్ ఐపోయిన తరువాత ఇప్పటికే ఉద్యోగాలు పొందిన పాత వారికి 50 మంది చొప్పున ఒక బ్యాచ్ గా రెండు నెలల శిక్షణ ఉండాలి,సమాజంలో మంచి ఆఫీసర్ గా ఉండాలి,గతంలో 46 జీవో ,317 జీవో కోసం పిలిస్తే డైరెక్టర్ శ్రీనివాస్ రావు గారు స్పష్టంగా చెప్పాల్సింది చెప్పేవారని గుర్తు చేశారు,మీ టాలెంట్ ప్రూవ్ చేసుకోవడానికి మంచి ఫ్లాట్ ఫామ్ ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ , వాహన సారథి ఆటోమేటిక్ టెస్టింగ్ డ్రైవింగ్ సెంటర్స్ ఏర్పాట్లు చేస్తున్నాం మీకు సమస్యలు ఏమున్న వింటాం పరిష్కారం చేస్తాం.. డిపార్ట్మెంట్ గౌరవం పెరగడం అవసరం మరోసారి కాలేజి లో జాయిన్ అయ్యమనుకొని నేర్చుకోండి , చదువుకోండి,పూర్తి స్థాయిలో మనసు పెట్టి శిక్షణ తోసుకొండీ ఈ శిక్షణ మీ జీవితంలో మార్పు తెచ్చి భవిష్యత్ కి మార్గదర్శకత్వం కావాలని మంత్రి ప్రభాకర్ అన్నారు,

# నేను అసెంబ్లీకి వస్తున్నా..అంతా సిద్ధం కండి

అంశాలపై పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. 'హామీల అమల్లో వైఫల్యంపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, సృష్టించిన ఆస్తుల గురించి సుదీర్ఘంగా వివరించాలి. పదేళ్లలో బీఆర్ఎస్ నాలుగు లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ 14 నెలల్లోనే లక్షా 50 వేల కోట్ల అప్పులు చేసింది. అప్పుల విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలి. భారీగా అప్పులు చేసినా హామీలు అమలు చేయడం లేదు. రైతుబంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలను, వారి ఆకాంక్షలను అర్థం చేసుకొని వారి గొంతుకగా బీఆర్ఎస్ సభ్యులు ఉభయ సభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. గొర్రెల పెంపకం.. చేపల పంపిణీ సమగ్ర అమలు కోసం.. అసెంబ్లీ మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతు వినిపించాలి. రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు నిర్వీర్యమౌతున్న తీరుపై మాట్లాడాలి. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్, డీఏల పెండింగ్స్, పీఆర్సీ అమలుపై అసెంబ్లీ మండలి వేదికగా ప్రభుత్వాన్ని నిలదీయాలి. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని కొట్లాడాలి. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలి. విద్యార్థుల ఓవర్సీస్ స్కాలర్షిప్ లు విడుదలచేయక పోవడం, వైద్య రంగంలో దిగజారుతున్న ప్రమాణాలు, తదితర ప్రజా సమస్యలు ఎండగట్టాలి. దళిత బంధును నిలిపివేయడం పట్ల ప్రశ్నించాలి..' అని మాజీ సీఎం కేసీఆర్ సమావేశంలో తెలిపారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

ఆయన కుండబద్దలు కొట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు జాగ్రత్త ఉండాలి.. లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చెయ్యడం ఎమ్మెల్యేల బాధ్యత అని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో ఎదురు దాడి చేస్తే తప్పించు కోలేరు.. ప్రేమ పేరుతో మహిళలను ముగ్గులోకి దింపుతున్నారు.. ఇలాంటివి సహించేది లేదు.. చిన్న చిన్న అమ్మాయిలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ దొరికినా అయిపోతారు జాగ్రత్త అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. సమస్యలు చెప్పాలనుకుంటే చెప్పండి.. కానీ, రౌడీయిజం చేస్తే ఊరుకోం.. శక్తి యాప్ అందరూ ఇంస్టాల్ చేసుకోవాలి.. ఒకసారి ఫిర్యాదు చేస్తే పోలీసులు వెంటనే బాధ్యత తీసుకోవాలి.. పోలీసులు జాగ్రత్తగా లేకపోతే వారిపై కూడా చర్యలు ఉంటాయి.. దిశ యాప్ ఒక దిక్కుమాలిన యాప్.. శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే చట్టాలు వృథా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. ప్రజల్లో చైతన్యం లేకుంటే చట్టాలకు విలువ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను రక్షణగా వాడుకోవాలని సూచించారు. మహిళల్లో చైతన్యం తెచ్చే బాధ్యత ఎమ్మెల్యేలదేనని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. శక్తి యాప్ అత్యంత శక్తివంతంగా రూపొందించామన్నారు. పోలీసులు నిర్లక్ష్యం వహించినా వారి ఫెయిల్యూర్ సైతం రికార్డు అవుతుందని చెప్పారు. ఇలాంటి ఉదంతాలు వెలుగు చూస్తే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని రాష్ట్రంలోని ప్రతీ మహిళనూ కోరుతున్నామన్నారు. శక్తి యాప్‌కు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా టీడీపీ క్యాడర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంతో కీలకమన్నారు. గత వైసీపీ ప్రభుత్వహయాంలో గంజాయి.. డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై అప్పట్లో అధికార వైసీపీని ప్రశ్నిస్తే.. పవిత్ర ఆలయాలుగా భావించే టీడీపీ కార్యాలయలపై దాడులు చేశారని వివరించారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క ఎకరాలో కూడా గంజాయి పడకుండా చూడాలని పేర్కొన్నారు. టెక్నాలజీ ద్వారా గంజాయి డ్రగ్స్ అరికడతామన్నారు. అందుకోసం ఇప్పటికే ఈగల్ టీమ్‌నూ ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వివరించారు. అయితే గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలతోపాటు రౌడియిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించని స్పష్టం చేశారు. తమ పిల్లలపై.. ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# గద్దర్ అవార్డులపై ప్రభుత్వం కీలక ప్రకటన

- 13 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామిన వెల్లడి



**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'గద్దర్ అవార్డ్స్'ను ఈ ఏడాది ఉగాది నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఎంట్రీలను ఆహ్వానించింది. అయితే అనుకోని కారణాల వలన ఈ వేడుక ఉగాది నుంచి ఏప్రిల్ మొదటివారంలో నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తాజాగా స్పష్టత ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంవత్సరం (2014) నుంచి 2013 వరకు ఒక్కో సినిమాకు ఉత్తమ చలన చిత్రం అవార్డును ఇవ్వబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ అవార్డుల విధివిధానాలను ఇటీవల ఖరారు చేసిన ప్రభుత్వం, మార్చి 13 నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. వేడుకలలో సినిమా నటులతో పాటు దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక విద్యా, సామాజిక ఔచిత్యం, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే చిత్రాలు, బాలల సినిమాలు, పర్యావరణం, హెరిటేజ్, చరిత్ర ఆధారిత చిత్రాల విభాగాల్లో ప్రభుత్వం పురస్కారాలు ఇవ్వనుంది. ఇవే కాకుండా తొలి ఫీచర్ ఫిల్మ్, యానిమేషన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విభాగాల్లోనూ ఈ అవార్డులను ప్రదానం చేయాలని భావిస్తోంది. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణలు రాసిన వారికి, నటీనటులు, సాంకేతిక నిపుణులకు కూడా ఈ గౌరవాన్ని అందించనున్నారు. అలాగే తెలంగాణ సినిమా రంగంలో అసాధారణ సేవలు అందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో కూడా ప్రత్యేక పురస్కారాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది.తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకూ ఈ అవార్డును ఇవ్వనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పైడి జయరాజ్, కాంతారావు, ఎం.ప్రభాకర్‌రెడ్డి పేర్లతో అవార్డులు కొనసాగించాలని నిర్ణయించింది.

# డీలిమిటేషన్‌తో సీట్లు పెరుగుతాయి

- తగ్గడం అన్నది పసలేని వాదన
- స్టాలిన్ వ్యాఖ్యల నేపథ్యంలో రాజ్‌నాథ్ వివరణ

**న్యూఢిల్లీ,మార్చి11( వెలుతురు):**

నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదికి అన్యాయం జరుగుతుందన్న ఆరోపణలను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తోసిపుచ్చారు. పార్లమెంటు సీట్ల సంఖ్య తగ్గుతుందని జరుగుతున్న చర్చపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. డీలిమిటేషన్‌తో తమిళనాడుతో సహా అన్ని రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు.ఒక ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ, డీలిమిటేషన్ పక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని తాను భావిస్తున్నట్టు చెప్పారు. తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌కు ఏదైనా అభ్యంతరం ఉంటే వాటిని లేవనెత్తే స్వేచ్ఛ ఆయనకు ఉంటుందని అన్నారు.

దీనిపై సంబంధిత అధికారులు చర్చలు జరుపుతారని, నిర్ణయం న్యాయంగానే ఉంటుందని చెప్పారు. ఃాసనసభ అయినా, లోక్‌సభ అయినా ప్రతి రాష్ట్రంలోనూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య సహజంగానే పెరుగుతుందని అన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్లు పెరుగుతాయని, నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఉత్తరాది రాష్ట్రాలు మాత్రమే ప్రయోజనం పొందుతాయనడం సరైన వాదన కాదని రాజ్‌నాథ్ చెప్పారు. డీలిమిటేషన్ పక్రియను వ్యతిరేకించాలంటూ ఏడుగురు ముఖ్యమంత్రులకు ఎంకే స్టాలిన్ లేఖ రాసిన నేపథ్యంలో రాజ్‌నాథ్ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాష్ట్రంలో 125 కొత్త స్పెషల్ నీడ్స్ పాఠశాలలు

అవసరాలను ఆసరాగా తీసుకొని ప్రైవేటు సంస్థలు కొన్ని రూ.50 వేలు కూడా వసూలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. అంశాన్ని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రస్తావించారు. స్పెషల్ నీడ్స్ పిల్లలకు టీచర్ అండ్ స్టూడెంట్ రేషియోను మెయింటైన్ చేయాలని.. అప్పుడే వారి కాళ్లపై వాళ్లను నిలబట్టడానికి అవకాశమేర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. దీనిపై మంత్రి లోకేష్ సమాధానమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, 21 రకాల దివ్యాంగుల్లో 9 రకాల వారికి స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వీరి కోసం రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఐఈఆర్ పిల్లలు చొప్పున 1358 మంది టీచర్లు ఉన్నారని తెలిపారు. ఈ సెంటర్లలో 41,119 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధుల మేరకు 2025–26కు గాను ప్రతి మున్సిపాలిటీకి ఒక సెంటర్ చొప్పున మరో 125 కొత్త సెంటర్లను ప్రతిపాదించామని చెప్పారు. నూరుశాతం మంజూరవుతాయని బలంగా నమ్ముతున్నామన్నారు. టీచర్– స్టూడెంట్ రేషియో ప్రకారం ప్రైమరీలో 1:10, సెకండరీలో 1: 15 ఉండాలన్నారు. సెకండరీలో రిక్రూట్‌మెంట్ చేయాల్సి ఉందని తెలిపారు. పిల్లలను, వారి కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సభ్యులతో ఒక కమిటీ వేసి కొత్త టెక్నాలజీ, టీచింగ్‌పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని సభలో మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## అంగన్‌వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

మంగళవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని.. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని.. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. ంగన్‌వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని, హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వైఎస్ షర్మిల అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మంచు మనోజ్, మోహన్ బాబులు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నీ జూబ్లీహిల్స్ నివాసంలో మంగళ వారం నాడు సినీనటులు మంచు మోహన్ బాబు ,మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు కీలక అంశాలపై చర్చించారు,.

# గ్రూప్1 లో అక్రమాలు సహించం

- బీసీ రిజర్వేషన్ల లో తేడవస్తే యుద్ధమే
- మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
మంగళవారం రోజున తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రూప్1 ఫలితాలలో అభ్యర్థులకు తీవ్రంగా అన్యాయం జరిగింది అని అన్నారు, టీజీపీఎస్ ఛైర్మెన్ బుర్ర వెంకటేశం ఐఏఎస్ గారి భుజం పై బాధ్యత పెట్టి బీసీ, బలహీన వర్గాల నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసారు మొదటి వంద మంది ర్యాంకుల వివరాలు వారి పరిక్ష వివరాలు పూర్తి స్థాయి సమాచారం పబ్లిక్ డొమైన్ లో పెట్టాలి, వారు ప్రిపేర్ అయ్యిన కోచింగ్ సెంటర్ల వివరాలు బట్టబయలు చెయ్యాలి, మాతృభాష తెలుగులో గ్రూప్ 1 రాసిన అభ్యర్థుల పై వివక్షత చూపారు, తెలుగు అభ్యర్థులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు, గ్రూప్1 పేపర్ రి కౌంటింగ్ కాదు రి వాల్యూవేషన్ (మూల్యాంకనం )చెయ్యాలి, గ్రూప్ 1 పరీక్ష లో రెడ్డి అభ్యర్థులకు అవకాశాలు డీఎస్పీ లు, RDO లు కట్టబెట్టడం కోసం రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది, రోల్ రిజర్వేషన్లు తుంగలో తొక్కి ఓపెన్ వచ్చిన బీసీ, ఎస్సీ,ఎస్టీ,అబ్యర్థులను రిజర్వేషన్ల కేటగిరీలో చూపించే దిశగా కుట్ర జరుగుతుంది, గత పది సంవత్సరాల నుండి ప్రిపేర్ అవుతూ గ్రూప్ 1 కి సబ్జెక్టు పరంగా గా analytical గా రాసిన అభ్యర్థులకు తక్కువ marks వేసి చాట్ GPT ని యూస్ చేసుకొని రాసిన అభ్యర్థులకు ఎక్కువ మార్కులు వెయ్యడం జరిగింది, ఓపెన్ కేటగిరీ లో సెలెక్ట్ అయ్యిన బీసీ ఎస్టీ ఎస్సీ అభ్యర్థులకు ఓపెన్ కేటగిరీ లోనే జాబ్ యివ్వాలి, అని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మేకపోతుల నరేందర్ గౌడ్, సుధగాని హరిశంకర్ గౌడ్ సుధగాని ఫౌండేషన్ ఛైర్మన్, దేశగాని సాంబ శివ గౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ ఉద్యమ వేదిక, పాలడుగు శ్రీనివాస్ ఓయూ జాక్ ఛైర్మన్, నగిరి ప్రవీణ్ కుమార్ జాతీయ ఓబీసీ విద్యార్థి సంఘం, ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం, గిరగని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, దాసరి మూర్తి రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం, అన్నగౌడ్ నారా గౌడ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఉప్పునూరి రాజా గౌడ్ నిజామాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు, పవర్ కపిల్ రాష్ట్ర ఈసీ మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రోడ్డెక్కిన ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

- మార్కెట్ ధరలకూ భూ పరిహారం చెల్లించాలని డిమాండ్
- నేషనల్ హైవే అథారిటీ కార్యాలయం ముందు ధర్నా

**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):**
ట్రిపుల్ ఆర్‌లో భూములు కల్పోతున్న బాధితులు హైదరాబాద్‌లో రోడ్డెక్కారు. తమను రోడ్డున పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు ఆందోళనకు దిగారు. భూములు కోల్పోతున్న తమకు న్యాయం చేయాలంటూ బంజారాహిల్స్ రోడ్ నెం 2లోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రిజినల్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగారు. చౌటుప్పల్, భువనగిరి, గజ్వేల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ బాధిత రైతులు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్ విలువ రూ.5 కోట్లకు పైగా ఉంటే ప్రభుత్వం రూ.20 లక్షలు మాత్రమే చెల్లిస్తోందని...తమ భూములకు మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడేళ్ళ నుంచి న్యాయం చేయాలని అన్ని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఎవరు పట్టించు కోవడం లేదని ఆర్‌ఆర్‌ఆర్ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు . మున్సిపాలిటీల మధ్యలో నుంచి కాకుండా ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. వరంగల్ హైవే కోసం, కాళేశ్వరం కాలువల నిర్మాణానికి, ఎలక్ట్రిసిటీ హైటెన్షన్ టవర్స్ కోసం, యాదగిరి గుట్ట రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే తమ భూములు తీసుకుందన్నారు. అభివృద్ధి పేరుతో మళ్లీ తమ భూములను లాక్కుంటే వ్యవసాయం ఎలా చేసుకోవాలని..ఎలా బతకాలని ప్రశ్నించారు. భూముల కోల్పోతున్న బాధిత రైతులకు ప్రత్యామ్నాయం చూపి..సరైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో ట్రిపుల్ ఆర్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ముందుగా ప్రభుత్వం ట్రిపుల్ నార్త్ పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే దీనికి సంబంధించిన భూసేకరణ పూర్తయింది. 161.518 కిలోమీటర్ల( ట్రిపుల్ ఆర్ నార్త్) రోడ్డును రూ.7104.06 కోట్లతో నిర్మిస్తున్నారు.1వ ప్యాకేజీ: గిర్మాపూర్ నుంచి రెడ్డిపల్లి వరకు 34.518 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ. 1529.19 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు మొయింటెనెన్స్ చేయాలి. 2వ ప్యాకేజీ: రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ వరకు 26 కిలోమీటర్ల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1114.80 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మొయింటెనెన్స్ చేయాలి.3వ ప్యాకేజీ: ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్ వరకు 23 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1184.81 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి. 4వ ప్యాకేజీ: ప్రజ్ఞపూర్ నుంచి రాయగిరి వరకు 43 కిలోమీటర్లు నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని 1728.22 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్ల మొయింటెనెన్స్ చేయాలి. 5వ ప్యాకేజీ: రాయగిరి నుంచి తంగడ్ పల్లి వరకు 35 కిలోమీటర్ల నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ రహదారిని రూ.1547.04 కోట్లతో రెండేండ్లలో నిర్మించాలి. ఐదేండ్లు నిర్వహించాలి ఈ క్రమంలో ఇప్పటకిఏ భూసేకరణ మొదలయ్యింది. తమకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని రైతులు హెచ్చరించారు.

# చిన్న సమస్యలతో 4 వందల మంది ఆర్టీసీ ఉద్యోగుల సస్పెండ్

- వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్
- ఎండీ సజ్జనార్ ను కోరిన ఆర్టీసీ ఉద్యోగులు
- కన్నీరు పెట్టుకున్న మహిళా కండక్టర్లు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:**
రాష్ట్ర ప్రభుత్వం మార్పు ఖాయం అంటే ఏమిటో అనుకున్నాం కానీ ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితి భిన్నంగా ఉందని టీజీ ఆర్టీసీ కార్మికులు చెబుతున్నారు, అయితే ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం ఎండీ సజ్జనార్ మాత్రం ఆర్టీసీ లోని 4 వందల మంది ఉద్యోగులను తొలగించిన అంశం ఇప్పుడు టీస్ఆర్టీసీ లో చర్చనీయాంశంగా మారింది, దీనిపై ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు, మంగళ వారం వారు ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ ఆర్టీసీ ని నిత్యం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న కార్మికులం అలాంటిది తమను ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా కన్నీళ్లు పెట్టుకున్న మహిళా కండక్టర్ ను తోటి కార్మికులు ఓదార్పు చేశారు, ఆర్టీసీ కార్మికుల మీద పిచ్చుక పై బ్రహ్మాస్త్రం లాగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాపై పడ్డారని ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు,చిన్న చిన్న పొరపాట్లకు మమ్మల్ని ఉద్యోగంలో నుంచి తొలగించిన ఎండీ సజ్జనార్ మా కుటుంబాలను రోడ్డున పడేశాడు అంటూ కన్నీరు పెట్టుకున్న ఆర్టీసీ మహిళా కండక్టర్లు తమ సమస్యలు పరిష్కారం చూపాలని కోరుతున్నారు, ఆర్టీసీ లో ఇప్పుడు 4 వందల మంది ఉద్యోగులను చిన్న చిన్న కారణాలతో సస్పెండ్ చేయడం దారుణమని అన్నారు, ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యం వల్లనే ఆర్టీసీ కార్మికులను ఎండి రెచ్చిపోతున్నారని విమర్శించారు, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సస్పెండ్ అయినా 4 వందల మంది ఉద్యోగులు కార్మికుల ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు, లేని పక్షంలో కార్మికులు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు,

# ఎమ్మెల్సీ అభ్యర్థులను సన్మానించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

## కార్యక్రమంలో పాల్గొన్న నూతన ఎంఎల్ సీ సభ్యులు అద్దంకి, శంకర్ నాయక్, విజయ శాంతి లు, సీపీఐ పార్టీ ఎంఎల్ సి సభ్యుడు సత్యం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:**
హైదరాబాద్ ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ , సీపీఐ పార్టీ ల నుంచి నూతనం గా ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సన్మానించారు, ఈ కార్యక్రమంలో నూతన ఎంఎల్సీ సభ్యులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సభ్యులు అద్దంకి దయాకర్ ,శంకర్ నాయక్, విజయశాంతి లు, సీపీఐ పార్టీ ఎంఎల్సీ సభ్యుడు నెల్లికంటి సత్యం లను సత్కరించి సన్మానించిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థులతో కలిసి లంచ్ (భోజనం) చేసిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించి వారి మన్ననలను పొందాలని వారిని మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా కోరారు, పార్టీ ఇచ్చిన అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు,



# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

- దేవులపల్లి అమర్ ఐజేయు మాజీ అధ్యక్షుడు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 11:**
తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్న లిస్ట్ మరియు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వారి జిల్లా ద్వితీయ మహాసభ ప్రగతి రిసార్ట్లో మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఐజెయు మాజీ జాతీయ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఐజెయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజం అవసరం ఉన్నదని ఆయన అన్నారు, జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవ హరి స్తున్న తీరు ఆక్షేపనీయంగా ఉన్నదని ఆయన అన్నారు, జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన దుయ్యబట్టారు, తెలంగాణ రాష్ట్ర స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ పుట్టగొడుగుల్ల అనేకమంది జర్నలిస్టులమని చెప్పుకొని తిరుగుతూ వ్యవస్థను పలుచన పడేస్తున్నారని ఆయన అన్నారు, ఇట్లాంటి వాటిపై జర్నలిస్టులు దృష్టి కేంద్రీకరించ వలసిన అవసరం ఉన్నదని ఆయన పిలుపు నిచ్చారు, భారత రాష్ట్ర సమితి స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు, రాబోయే రోజుల్లో అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టితో ఆలోచన చేసేందుకు బాధ్యత తీసుకొని మీకు అండగా నిలబడతానని ఆయన జర్నలిస్టులకు భరోసా కల్పించారు, జిల్లాలోని జర్నలిస్టులకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా రక్షణకు అవ సర పడిన ప్రీమియమును అందజేసిన భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డికి జిల్లా కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్య క్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు





# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి.

## జిల్లా జర్నలిస్టుల తరుపున 5 లక్షల ప్రమాద భీమా రుసుము చెల్లించిన కార్తీక్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రమాద భీమాకు యువ నేత, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి 3 లక్షల చెక్కును అందజేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ తరుపున మంగళవారం జరిగిన జిల్లా మహాసభలో ఈ చెక్ ను యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు దేవులపల్లి అమర్, జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరహత్ అలీ, రామనారాయణ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ముఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లను జర్నలిస్ట్ నాయకులు,సభ్యులు అభినందించారు. గతంలోను ఈ విధంగా సహకరించి, పలు నియోజకవర్గ పాత్రికేయులకు ప్లాట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తు లోను జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ప్రకటించారు..

# ఆగమైపోతున్న..తెలంగాణ రైతన్న

- నీళ్లు లేక..కరెంట్ రాక వ్యవసాయం అధోగతి
- మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):**
కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్ల లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాధులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు.


# సంపాదకీయం..

## చట్టసభలను చులకన చేయడం తగదు !

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచు కునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు. ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే. 1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు. సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నియామకాలు చేసే కమిటీలో ప్రతిపక్ష నేత కూడా సభ్యుడు. ఉదాహరణకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి నియామకం. అటువంటి నియామకాలప్పుడు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకున్నా నరేంద్ర మోడీ ప్రభుత్వం అధీర్ రంజన్ చౌదరిని సంప్రదించింది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ప్రతిపక్షనేత హోదా కావాలని జగన్ పట్టుబట్టడం అసమంజసం. తనకు దక్కదని తెలిసి కూడా ఆ హోదా కోసం ఆరాటపడటం హుందాతనం అనిపించు కోదు. సభలో మాట్లాడటానికి కేటాయించే సమయం రాజకీయ పక్ష సభ్యుల సంఖ్యాబలం మీద ఆధారపడి ఉంటుంది. మాట్లాడే హక్కు ప్రతి సభ్యుడికీ ఉంటుంది. ఎంతసేపు అనేది సభాపతి నిర్ణయం. ప్రతిపక్షనేత గనుక కచ్చితంగా ఇంత సమయం కేటాయించాలి అన్న నిబంధన ఏమీ లేదు. తనకు 40 శాతం ఓట్లు వేసిన ప్రజల పక్షాన పోరాడాల్సిన సమయంలో హోదా ఇవ్వలేదనే వంకతో అసెంబ్లీకి రాకపోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది కెసిఆర్, జగన్ ఇద్దరికీ వర్తిస్తుంది. సభకు ఎన్నికయ్యాక సమావేవాలకు హాజరు కావాల్సిందే. ప్రజల పక్షాన నిలబడాల్సిందే. అంతే తప్ప తమ మూర్ఖ వాదనలతో ప్రజలను చులకన చేయడం సరికాదు.

# మరో బాదుడుకు సిద్ధమవుతున్న కేంద్రం

- యూపిఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే యోచన




న్యూఢిల్లీ,మార్చి11( వెలుతురు):

యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోడీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇప్పటికే జిఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

# డంకీ మార్గంలో వెళుతూ మృత్యువాత

- గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతి



అహ్మదాబాద్,మార్చి11( వెలుతురు):

అక్రమంగా అమెరికాకు దొడ్డిమార్గంలో వెళ్తున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్నప్పటికీ కొందరు దీనినే ఎంచుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో సహా డంకీ రూట్ లో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. మృతుడిని గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని వారు కోరడంతో తమ భూమిని విక్రయించి.. వచ్చిన రూ.కోటి చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం అతడు కుటుంబంతో సహా టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లాడు. అక్కడినుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో అతడికి మందులు లభించకపోవడంతో అనారోగ్యం తీవ్రమై కోమాలోకి జారుకొని మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి విదేశాంగ శాఖ సహాయం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి (ఏ్గ÷్గ÷ణజీ ఓతిణసజీనిబిబ) గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

# బిజెపిలో అప్పుడే కదనోత్సాహం

- కాంగ్రెస్ లక్ష్యంగా రాజకీయ పోరాటం
- రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

హైదరాబాద్,మార్చి11( వెలుతురు):

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలు తమకే అనుకూలమన్న భ్రమలో కమలం నేతలు ఉన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రానికి చేయాల్సిన కేంద్ర సాయంపైనా వాదప్రతివాదనలు సాగుతున్నాయి. అలాగే రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమే నంటూ కమలం నేతలు ధీమాలో ఉన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయాయయని మరోవైపు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే రానున్న స్థానిక ఎన్నికలతో పాటు, జిహెచ్ఎంసిలు పాగా వేయాలని బిజెపి ఉవ్విళ్లూరుతోంది. ఈ ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. బిజెపికి కొత్త సారథిని ఎంపిక చేయాల్సి ఉంది. అప్పుడే పార్టీలో కొంత చలనం రాగలదని కూడా అంటున్నారు. ఈటెల, రఘునందన్ రావు, డికె అరుణల మధ్య పోటీ నడుస్తోంది. ఇందులో ఈటెల, అరుణలు ఆదినుంచి బిజెపి నేతలు కారన్నవ ఇషయం గుర్తించాలి. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అయితే బిజెపి, బిఆర్ఎస్ కలసినా కాంగ్రెస్‌ను ఏమీ చేయవని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్‌లో మీనాక్షి నటరాజన్ వచ్చాక మార్పు వస్తుందా అన్నది కూడా చర్చ సాగుతోంది. వీరిందరినీ ఒక్కతాటిపైకి తెస్తారా అన్నది చూడాలి. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెసను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబోతున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ఎ÷-లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళ్తున్నారు.




అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభస్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంతమేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచుకోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచుకుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి.

## మెట్లు ఎక్కగానే ఇక అయ్యప్ప దర్శనం

- మార్పులకు శ్రీకారం చుట్టిన బోర్డు
- ఈనెల 15 నుంచి అమల్లోకి నిర్ణయం

తిరువనంతపురం,మార్చి11( వెలుతురు):

శబరిమల అయ్యప్ప ఆలయంలోని సన్నిధానంలో 18 పవిత్ర మెట్లను అధిరోహించిన వెంటనే భక్తులు నేరుగా స్వామి దర్శనం అయ్యేలా మార్పులు చేయాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు (టీడీబీ) నిర్ణయించింది. ఈ మార్పును ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు విష్ణు పూజ జరిగే రోజుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని టీడీబీ అధ్యక్షుడు పి.ఎస్.ప్రశాంత్ వెల్లడించారు. ఇది విజయవంతమైతే తదుపరి మండల మకరవిళక్కు సీజన్‌లోనూ దీన్ని కొనసాగిస్తామని తెలిపారు. మెట్లను ఎక్కిన వెంటనే ప్రస్తుతం భక్తులను ఒక వంతెన మీదికి మళ్లిస్తున్నామని అక్కడ వారు కొంత సమయం క్యూలో వేచి ఉండి అనంతరం స్వామి దర్శనం కోసం మరోవైపునకు వెళు ్తన్నారని ప్రశాంత్ చెప్పారు. ఈ పద్ధతిలో భక్తులకు కేవలం ఐదు సెకన్ల వరకే



దర్శనభాగ్యం దక్కుతోందన్నారు. భక్తులు మెట్లు ఎక్కిన వెంటనే దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కొత్త మార్పు కారణంగా ప్రతి భక్తునికి 20 నుంచి 25 సెకన్ల పాటు దర్శనం చేసుకునే వీలు కలుగుతుందన్నారు. అలాగే మెట్లు ఎక్కగానే స్వామి దర్శనం జరిగిందన్న అనుభూతి కూడా ఉంటుందని భావిస్తున్నారు. మెట్లు ఎక్కగానే దర్శనం కలగాలని మాలధారులు కూఆ కోరుకుంటున్నారు.

# మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డిని పరామర్శించిన కేటీఆర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:**
మూసారంబాగ్ మాజీ కార్పొరేటర్ తీగల సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళ వారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటుగా మాజీ హోంమంత్రి మహమ్మద్ అలీ , ఎల్ బి నగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అలాగే పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ఉద్యమకారులు, వివిధ విభాగాల సభ్యులు, మహిళా నేతలు, పార్టీ కార్యకర్తలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయ మాజీ సీ ఎస్ ఓ గంగారాం మృతి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11:**
తెలంగాణ రాష్ట్ర సచివాలయ మాజీ సీఎస్ఓ, సిరిసిల్ల బెటాలియన్ కమాండెంట్ తోట గంగారాం మృతి చెందారు, గంగారాం పోలీసు శాఖకు ఉన్నతంగా సేవలందించారు , ఆయన ప్రమాదవశాత్తు లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం, కాగా గంగారాం మృతి పట్ల పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు, సంతాపం ప్రకటించారు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గంగారాం మరణం పట్ల సంతాపం ప్రకటించిన వారిలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ఉన్నారు.

# జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి కలిసిన కార్పొరేటర్ జీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 11:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళ వారం నాడు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్(MD) అశోక్ రెడ్డి ని జల మండలి కార్యాలయంలో కలిశారు,ఈ సందర్భంగా కార్పొరేటర్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల చాలా కాలనీలో భూగర్భ డ్రైనేజ్ మరియు మంచి నీటి పైప్ లైన్ సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. కావున హయత్ నగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని మేనేజింగ్ డైరెక్టర్ ని కార్పొరేటర్ ఈ సందర్భంగా కోరారు.

# బి ఎన్ రెడ్డి నగర్ లో ఘనంగా ప్లంబర్స్ డే వేడుకలు



**వెలుతురు, వనస్థలి పురం, మార్చి 11:**
“ప్లంబర్స్ డే” సందర్భంగా మంగళవారం నాడు బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్, వైదేహి నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్లంబర్స్ అసోసియేషన్ సభ్యులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్లంబర్లకు ఎదురవుతున్న ఏవైనా సమస్యలు ఉంటే, తాను ఏ లా వ్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అనిల్ చౌదరి, మాధవరం నర్సింహారావు, సతీష్ కుమార్ గౌడ్, రవి ముదిరాజ్, రాఘవేంద్రరావు, మనోజ్, కృష్ణ, శ్రీశైలం, రాజుగౌడ్, కళ్యాణ్, ప్లంబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు శివప్ప, ఇతర సభ్యులు మరియు పలువురు ,ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించవద్దు.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
చిన్న చిన్న పొరపాట్లకు ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగులు తప్పులు చేస్తే పనిష్మెంట్ ఇవ్వాలి కానీ,ఏకంగా వాళ్ల పొట్టే కొట్టే విధంగా వారిని ఉద్యోగాల నుంచి తొలగించాలను కోవడం సరికాదన్నారు.వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడక ముందే తొలగించిన ఉద్యోగులను మళ్ళీ ఉద్యోగంలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ ఓయూ జేఏసీ నాయకులు బండి నరేష్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మహాలక్ష్మి రామాన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
మంగళవారం రోజున మహిళా దినోత్సవ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లో మైనారిటీ బాలిక స్కూల్లో జరిగినటువంటి సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమానికి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామాన్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు మెడల్స్ ఆన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్సూర్ సోహెల్ మరియు ప్రిన్సిపాల్ పి. నర్మదా స్కూల్ కోర్డినేటర్ హన్నాహ మార్లిన్ సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనర్ జూవేరియా నాజ్ టీచర్స్ స్పందన, అఫ్రీన్, అనురాధ, సుమతి, నాగలక్ష్మి, షహనా, అనిత, సన బేగం, వసీమ తదితరులు పాల్గొన్నారు.



**ఆర్టీసి ఎండీ సజ్జనార్ పై అవినీతి ఆరోపణలు చేస్తున్న ఆర్టీసీ కార్మిక ఉద్యోగ్య సంఘాల నాయకులు మంగళ వారం నాడు మీడియాతో మాట్లాడారు, టీజీ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అనైతిక, అవినీతి పనులకు పాల్పడుతున్నాడంటూ ఆరోపణలు గుప్పించారు, అయితే తాజాగా ఆయన పై ఆరోపణలు చేస్తూ దేశ ప్రధానమంత్రి,సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ,లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్, రాష్ట్ర ముఖ్యమంత్రి లకు 9 పేజీల లేఖను రాసిన 400 మంది ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు, టీజీ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పై విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,**

**వెలుతురు, హైదరాబాద్ , మార్చి 11**

# బీసీ జనాభా ప్రకారం బడ్జెట్‌లో నిధులు పెంచాలి

- రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు
- కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు కేటాయించాలి
- బీసీ సబ్ ప్లాన్ పై సీఎం అసెంబ్లీలో ప్రభుత్వ విధానాన్ని ప్రకటించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోని బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20000 కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు స్పష్టంగా ప్రకటించిందని, రేపు మాపు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

నేడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జాతర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతుందని మొదటి బడ్జెట్లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో 9200 కోట్లు మాత్రమే కేటాయించిందని 60 శాతం ఉన్న బీసీలకు మూడు శాతం నిధులు కేటాయించిందని ఇందులో కూడా రెండు శాతమే నిధులు ఖర్చు చేసింది ఆయన తెలిపారు

గత బడ్జెట్ సమావేశాలు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణాంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించాలని బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56% ఉన్నారని అధికారికంగా తేల్చిన దరిమిలా బీసీ జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు

బీసీ సప్లాన్ కు 50 వేల కోట్లు కేటాయించాలని బీసీ, ఎంబీసీ సంచార జాతుల కార్పొరేషన్ లకు 5000 కోట్లు కేటాయించాలని 24 బీసీ కులాల ఫెడరేషన్లు కొనసాగుతున్నందున ప్రతి ఫెడరేషన్ 100 కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలకు 7000 కోట్లు కేటాయించి మొత్తం ఫీజుల రియంబర్స్మెంట్ ప్రభుత్వమే భరిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన దరిమిలా ఫీజుల రియంబర్స్మెంట్ కు బడ్జెట్లో 10000 కోట్లు కేటాయించాలని సంక్షేమ కాలేజీ హాస్టళ్లకు బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూలే ఓవర్సీస్ విదేశీ విద్య నిధులను ఇంతవరకు విడుదల చేయలేదని తక్షణమే పూలే విద్య నిధికి ప్రతి సంవత్సరం 100 కోట్లు కేటాయించాలని ఆయన కోరారు

బీసీ కులాల్లోని 80 కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఆదిలోనే నిలిచిపోయానని బీసీ కులాల ఆత్మకూరు భవనాల నిర్మాణానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని ప్రభుత్వ కాంట్రాక్టర్లు మెయింటెనెన్స్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు కామారెడ్డి డిక్లరేషన్లు పేర్కొన్న విధంగా చేతివృత్తుల వివిధ సామాజిక కులాల అయినటువంటి ముదిరాజ్ గంగపుత్ర గొల్ల కురుమలు గౌడ్స్ మున్నూరు కాపు పద్మశాలి విశ్వబ్రాహ్మణ రజక నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు
బీసీ కులదన్న తర్వాత నిన్ను నియమించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏవిధంగానైతే జనాభా ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పించారు బడ్జెట్ లో కూడా జనాభా దామస్ ప్రకారం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ మల్లికార్జున కనిగిరి కూడా ఇదే విషయం అనేక సభలలో ప్రదేపదే చెప్తున్నందున వారి మాటను గౌరవించి బీసీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు

రాష్ట్ర బడ్జెట్ లో బీసీల వాటా పై ఈనెల 16వ తేదీన హైదరాబాదులో బీసీ మేధావులు బీసీ సంఘాలు కుల సంఘాలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి బీసీలకు రావలసిన నిధులపై రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి నివేదిస్తామని ఆయన తెలిపారు గత ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిన విధంగానే ఈ ప్రభుత్వం కూడా బడ్జెట్ విషయంలో అన్యాయం చేయాలని చూస్తే సైన్ చేయలేదని రిజర్వేషన్ల ఉద్యమంలో ఏ విధంగానైతే బీసీలు ఏకమై పోరాటం చేశారో ఇప్పుడు కూడా అదే పోరాటాన్ని ఇంకా ఉధృతం చేస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుమార్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజూరు సాగర్, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరసింహ నాయక్, నాయకులు కౌలె జగన్నాథం, కడారి వెంకటేష్ గౌడ్, జాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# బాట సింగారం ఫ్రూట్ మార్కెట్ లో పోలీస్ అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయాలి: చైర్మన్ చిలుక

- రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ను కలిసి వినతి పత్రాన్ని అందజేసిన చైర్మన్, పాలక మండలి సభ్యులు



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 11:**
మామిడి సీజన్ దృష్ట్యా రంగారెడ్డి జిల్లాలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని,మార్కెట్ అనుమతి లేకుండా ఇతర ప్రాంతాల్లో అమ్ముతున్న వారిపై నిఘా వేసి చర్యలు చెప్పట్టాలని కోరుతూ మంగళవారం సాయంత్రం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు (ఐపీఎస్) ను కలిసి కోరినట్లుగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం తెలిపింది, ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఈ సంవత్సరం మామిడి పండ్ల విక్రయాలు అధికంగా జరిగే అవకాశం ఉన్నందున మార్కెట్ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ లోని రాచకొండ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు ను కలిసి వినతి పత్రం సమర్పించారు,ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధికంగా మామిడి క్రయ విక్రయాలు,నగదు లావాదేవీలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున తాత్కాలిక మార్కెట్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందుకు ఔట్ పోస్ట్ కావాలని సీపీ ని కోరగా వెంటనే ఏర్పాట్లు పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు,అదేవిధంగా పండ్ల మార్కెట్ కి వచ్చే దిగుమతులను తగ్గించే విధంగా కొంతమంది బ్రోకర్లతో కుమ్మక్కై బయట ప్రాంతాలలో వ్యాపారం చేస్తూ అమ్ముతున్నారని దీనివలన మార్కెట్ ఆదాయంకి గండిపడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వారిపై నిఘా ఉంచి ఎస్ఓటీ మరియు విజిలెన్స్ వారితో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి.సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి.మెగావత్ గణేష్ నాయక్. చెన్రెడ్డి రఘుపతిరెడ్డి. దోమలపల్లి అంజయ్య.జిన్నం వెంకటేశ్వర్లు గుప్తా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పట్టాభిపురం మునిసిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- ఘనంగా నిర్వహించిన 1964-75 మధ్య చదివిన విద్యార్థులు
- చిన్ననాటి జ్ఞాపకాలు, చేసిన అల్లరి పనులు గుర్తుకు తెచ్చుకొని అందరూ తమతమ అనుభావాలను పంచుకున్నా పూర్వ విద్యార్థులు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 11:**
గుంటూరు పట్టాభిపురం మునిసిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఇటీవల హైదరాబాద్లో చాలా ఘనంగా జరిగింది. 1964–75 మధ్య చదివిన విద్యార్థులు చాలా మంది ఈ సమావేశానికి విచ్చేశారు. చాలామంది 50 సంఎల తరువాత కలిశారు. చిన్ననాటి జ్ఞాపకాలు, చేసిన అల్లరి పనులు గుర్తుకు తెచ్చుకొని అందరూ తమతమ అనుభావాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉదేశ్యం పాత విద్యార్థులందరూ మళ్ళీ కలవడంతోపాటు స్కూల్ మూలస్తంభాలుగా నిలిచిన ఉపాధ్యాయులందరి పక్షాన కార్యక్రమానికి విచ్చేసిన రాఘవేంద్రరావు మాస్టర్ గారికి, స్వరాజ్య లక్ష్మి మేడమ్కి, విద్యార్థులందరి తరపున ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ సమావేశం జరగడానికి ముఖ్యకారకులు రఘు కుమార్ అలాగే సహకరించిన పతంజలి, నరహరి రావు, సంధ్యశ్రీ, వరలక్ష్మి, అపర్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళలపై హింసను నిలువరిద్దాం.. రక్షణగా నిలబడుదాం..

## టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం..



**కూకట్ పల్లి మార్చి 11 వెలుతురు:**

మహిళలపై హింసను నిలువరిద్దాం వారి ఎదుగుదలను ప్రోత్సహించి హక్కులను కాపాడుతూ.. రక్షణగా నిలబడదామని టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన.. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలిపారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు. స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. అనంతరం ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆర్యోగనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదం.. అంతరిక్షంలోనా విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం.. ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలిపారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా ఉపాధక్షురాళు ‌ జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, . బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసి డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇంకా బిఆర్ఎస్ కు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అనుకోవడం మీ మూర్ఖత్వం, రాజకీయ భ్రమ

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...




**కూకట్ పల్లి మార్చి 11 వెలుతురు:**

కేటిఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జారీ అయినా టి డి ఆర్ బాండ్ల మీద పూర్తి స్థాయిలో విచారణ జరపాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ స్టేట్ మైనారిటీ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నేడు కేటిఆర్ మాట్లడుతూ మా నాన్న కెసిఆర్ కి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న ఎవ్వరు కూడా ఆవగింజ అంత కూడా పనికిరారు అని, మా నాన్న కెసిఆర్ స్థాయి వేరు అసెంబ్లీకి వస్తే కాంగ్రెస్ వాళ్ళు అనేక మాటలు మాట్లాడుతున్నారు అని, ఆ మాటలు వినలేకే రాలేక పోతున్న అని కెసిఆర్ అంటున్నారని అన్నారు. అవును కేటిఆర్ వాస్తవమే మీ నాన్న స్థాయి వేరు, కెసిఆర్ లాగా 60 వేల పుస్తకాలు చదివిన వారు ఎవ్వరూలేరు, అధికారంలో ఉంటే అధికారం వెలగబెడదాం, అధికారం లేకపోతే ప్రజలకు దూరంగా ఉండటం కెసిఆర్ నైజం, అధికారంలో ఉన్నపుడు ఆచిత పక్షపాతం అన్నదమ్ములకు, కూతురికి, కొడుకుకి, అల్లుడుకి, సామజిక వర్గంలోని అందరికి పదువులు ఇవ్వడం ఇలాంటి చర్యలు ఎవ్వరు చేయలేదు మీ నాన్న కెసిఆర్ చేశారని అన్నారు. మీ నాన్నకెసిఆర్ కి మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పోటీయే లేదన్నారు. ఎందుకంటే మీరు ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఏనాడూ ప్రజల సమస్యలు మీద పోరాటం వీడని వ్యక్తి ప్రజల మధ్యనే ఉండి ప్రజా సమస్యల మీద పోరాటం చేసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏనాడూ ప్రజలను వీడని వ్యక్తి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తొమ్మిది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకుని ఫామ్ హౌస్ లో ఉండి ఇవాళ బయటకు వస్తా అనడం మరి మీరు విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం పడుతుందని, ఏడాది పాటు కనిపించని కేసీఆర్ ఏమొకం పెట్టుకొని బయటకు వస్తున్నాడు తెలుస్తుందన్నాడు. భారతీయ జనతా పార్టీ ముసుగులో బారాస పేరు పెట్టుకుని మళ్లీ తెలంగాణ సెంటిమెంట్తో వస్తే ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో చూద్దాం అని అన్నారు. తెలంగాణలో ఇంకా మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుందనుకోవడం మీ మూర?త్వం, రాజకీయ భ్రమనే అన్నారు. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసి భారతీయ జనతా పార్టీ ముసుగులో.. భారత రాష్ట్ర సమితి అని పెట్టుకున్నారు. ఆయన ఏం చేస్తారో అని మేము వెయిట్ చేస్తున్నాం. ఇంకా మిమ్మల్ని భరించడానికి తెలంగాణ ప్రజలు ఎవ్వరు సిద్ధంగా లేరని కెసిఆర్ బయటకు వచ్చినాక తెలుస్తది, వాళ్ల, వీళ్లను బతిమిలాడుకొని పార్టీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. బిజెపి ఆటలో మీరు ఎట్లా కీలుబొమ్మగా మారారో అంతా తెలుసు అని పామ్ హౌస్ నుండి బయటకు వస్తే ఎట్లా ఉంటదో మేము చూస్తాం అని అన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎల్ఆర్ఎస్ సమస్యలపై వినతి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 11 :**

పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో చౌటుప్పల్ పట్టణం,మండలం రియల్ ఎస్టేట్ వ్యాపారులంతా కలసి మంగళవారం రోజున సబ్ రిజిస్ట్రార్ కు 2022 కంటే ముందు జరిగిన డాక్యుమెంట్లను యధావిధిగా ఎలాంటి ఫీజు లేకుండా రిజిస్ట్రేషన్ చేయాలి, ఆ తర్వాత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ గడువు మార్చి 31 కాకుండా డిసెంబర్ 31 వరకు పొడిగించాలి అని కోరుతూ వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు పేరేపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి కేతరాజు శేఖర్, గోసుల సోమయ్య,ఎండి చాంద్ పాషా, రషీద్, కొయ్యడ గాలయ్య, అంజయ్య, కృష్ణ, గణేష్, రాజు, లింగస్వామి, నరసింహ, శ్రీను, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వ నియంత్రణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 11**

అంధత్వ నియంత్రణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్ హెచ్ ఎం కార్యక్రమంలో భాగంగా ఆర్.బి.సి.కె రామన్నపేట టీం బి ఆధ్వర్యంలో గత నెలలో గవర్నమెంట్ డిస్ట్రిక్ట్ హాస్పటల్ భువనగిరి లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినారు. అందులో భాగంగా ఎంపీడీఓ యాకుబ్ నాయక్ సమక్షంలో జనంపల్లి రెసిడెన్షియల్ విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ శ్రీకాంత్,డాక్టర్ సనోబర్ సయాద, ఫార్మసిస్ట్ కళ్యాణి ఏఎన్ఎం శ్వేత, ఇంచార్జి ప్రిన్సిపాల్ హేమలత పాల్గొనడం జరిగింది.

# కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు

- **ఎండిపోయిన పంట పొలాలు పరిశీలించిన.మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 11**



మండల కేంద్రంలోని కొమ్మాయిగూడెం గ్రామం లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఇది కాలం తెచ్చిన కరువు కాదు..కాంగ్రెస్ తెచ్చిన కరువు.పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి బాధ్యత లేదు.సాగు నీరు అందక పచ్చని పంట పొలాలు కండ్ల ముందే ఎండిపోయి రైతన్న తల్లడిల్లుతుంటే, మొద్దు నిద్ర పోతున్నది. కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ అవగాహన రాహిత్యంతోనే ఎండిపోతున్న పంటలు. రైతులు కష్టపడి పంటలు పండిస్తుంటే సాగునీళ్ల లేక, కరెంటు లేక రైతుల పొలాలు ఎండుతున్నాయి, పశువులకు మేతగా మారుతున్నాయి, రాష్ట్రంలో అనేక సమస్యలతో రైతులు సతమతం అవుతున్నారు.కండ్ల ముందే ఎండి పోతున్న పంట పొలాలను రైతులు కాపాడు కోలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో పాడి పంటలతో సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములుగా మార్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తమ పంటలను తామే,కాల్చుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి 60 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రుణమాఫీ 2 లక్షలు వరకు చేశామని అంటున్నారు. కానీ ఇంతవరకు సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు.రైతు భరోసా 15 వేలు అని 12 వేలకు కుదించి దానిని 3 ఎకరాల వరకు వేశామని పుగల్భాలు పలకడం తప్ప రైతులకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అందడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి. అని డిమాండ్ చేశారు.

# కొమ్మాయిగూడెంలో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య




**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 11**

కొమ్మయిగూడెం గ్రామం భూగర్భ జలాలు అడుగంటి ఎండిన వరి పంట పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎండిన వరి పంటను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామం చుట్టూ ఫిలాయిపల్లి,ధర్మారెడ్డి పల్లి, కాళేశ్వరం కాలువలు ఉన్నా నీరు రాక భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయక పంటలు ఎండిపోతున్నాయి అన్నారు. రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట ఎండిపోవడంతో మానసికంగా ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ముందుచూపు లేకుండా,అధికార యంత్రాంగం క్షేత్రస్థాయి పర్యటన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం రైతాంగానికి శాపంగా మారిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన అధికారులు పంట నష్టం అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగంతో కలిపి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సిపిఎం కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,పార్టీ నాయకులు ఎర్ర రవీందర్,పొట్లచెరువు నాగయ్య, ఎర్ర కాటమయ్య,సాగర్ల శేఖర్, అంతటి నరసింహ,గుణగంటి మల్లేశం, శనగొండ రాము, తిరుపాల మల్లయ్య,జల్లెల మల్లేశం, బాత్కబుగ్గ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదు...

- **బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్...**



**కూకట్ పల్లి మార్చి 11 వెలుతురు:**

హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాంధీనగర్ శివాలయంలోని శివ లింగాన్ని చెప్పు కాళ్లతో తొక్కి హిందు మనోభావాలను విశ్వాసాన్ని దెబ్బ తిసిన దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం వద్ద అక్రమ అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే ధర్నాకు పిలుపునిచ్చిన బీజేవైఎం, బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం చేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసై మతిస్థిమితం లేకుండా దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీస్ అధికారులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న ప్రతి దాడిలో ఒక కుట్ర కోణం కనపడుతున్నా కూడా పోలీసులు మత్తు పదార్థాలు, మతిస్థిమితం లేకుండా అని చెప్తూ నిందితులకు వత్తాసు పలకడం బాధాకరమైన విషయం అన్నారు. శివలింగం మీద చెప్పులతో తొక్కుతూ దొంగతనానికి పాల్పడిన నిందితుల పేర్లను వెంటనే బయటపెట్టాలని అలాగే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మహేందర్, పున్నారెడ్డి, సంతోష్, శివ, రమేష్, రాజు తదితరులు ఉన్నారు.

# కుమారుడి పెళ్లికి సీఎం సోదరుడు తిరుపతి రెడ్డిని ఆహ్వానించిన కూన సత్యం గౌడ్..



**కూకట్ పల్లి మార్చి 11 వెలుతురు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డిని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తన కుమారుడి వివాహానికి రావలసిందిగా తిరుపతి రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. తిరుపతి రెడ్డి ని కలిసిన వారిలో కూన రవీంద్ర గౌడ్, కూన శరత్ గౌడ్, కొడాలి రవి, కలిశి, కూన భారత్ గౌడ్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...

- **జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి..**



**కూకట్ పల్లి మార్చి 11 వెలుతురు:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఫణీంద్ర కుమార్ కోకిలిగడ్డ మంగళవారం హరి వర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి తెలుపుతూ ఎంతో బాధ్యత గల పదవి కాబట్టి బాధ్యతతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ తన పదవికి సహకరించిన ఐ ఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం మురహరి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, వెంకటేష్ గౌడ్, రాకేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి... గాదె శివ చౌదరి..




**కూకట్ పల్లి మార్చి 11 వెలుతురు:**

పార్కులలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కెపిహెచ్బి కాలనీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదశివ చౌదరి అన్నారు. కెపిహెచ్బి డివిజన్ ధర్మారెడ్డి కాలనీ 2వ ఫేస్ లోని కాలనీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలోని పలు సమస్యలను శివ చౌదరి దృష్టికి తీసుకురావడంతో శివ చౌదరి వెంటనే కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ వివరించి ఆయన ద్వారా జిహెచ్ఎంసి కమిషనర్ కి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో శివ చౌదరి ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని పార్కులకు నీటి ఇబ్బంది లేకుండా అండర్ గ్రౌండ్ ట్యాంకులను ఏర్పాటు చేయించారు. అలాగే కాలనీలోని మరో పార్కులో బోర్ ఎండిపోవడం వలన కమ్యూనిటీ హాల్, వినాయక మండపానికి వచ్చే భక్తులకు ఇబ్బంది అవుతుందని తెలుసుకొని, సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టి, నూతన బోరుకు టెండర్ కాల్ చేశారు. బోరు సమస్య పనులు త్వరలో పూర్తి అవుతాయని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చా.

# అమర వీరుల ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

● CPM రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ కొలిశెట్టి యాదగిరి రావు

**వెలుతురు న్యూస్ నూతనకల్ మార్చి 11**



నూతనకల్ మండలం చిల్పకుంట్ల లో తెలంగాణ సాయధ పోరాట యోధుడు, స్వాత్రంత్ర సమర యోధుడు కల్లు గీత కార్మిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ZPTC కామ్రేడ్ తోట్ల మాల్సుర్ 26 వ వర్ధంతి సందర్భంగా CPM రాష్ట్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిధి గా హాజరై వారి స్మారక స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు నైజాం రాజాకార్ల ఆగడాలకు వ్యతిరేకం గా ఈ ప్రాంత భూస్వాముల దోపిడీ కీ వెట్టిచ్చాకిరి కి వ్యతిరేకం గా సాయుధ తెలంగాణ పోరాటంలో చివరి వరకు పోరాడినారు అని అన్నారు. గిసే వారికే చెట్టు దున్నే వారికే భూమి కావాలని పోరాటం చేశారు.వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో CPM మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు తోట్ల లింగయ్య ,గ్రామ కార్యదర్శి బొజ్జ శ్రీను ,శాఖ కార్యదర్శి లు బత్తుల తిరుమలేష్ ,గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,ముండ్ల సంజీవ పోలేపాక శ్రీను ,బాణాల విజయ్ ,ఉప్పుల పరమేష్ ,కట్ట నర్సిరెడ్డి ,బద్దం రాంరెడ్డి, వెంకట ముత్యం, ఇరుగు రమేష్ ,పంతం ఏల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిసెర్చ్ స్కాలర్ గా ఎంపికైన సాయిరాం కు అభినందనలు తెలిపిన ఏమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ వెలుతురు మార్చి 11:**
నకిరేకల్ పట్టణానికి చెందిన గంజి సాయిరాం తమిళనాడు-చెన్నై నందు గల డాక్టర్ MGR ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి నందు పి. హెచ్.డి విద్యార్థిగా సోమవారం సాయంత్రం విడుదల చేసిన ఫలితాల్లో ఎంపికకాబడినందున నకిరేకల్ ఏమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం రోజున నకిరేకల్ పన్నాలగూడెంలోని తన క్యాంప్ కార్యాలయం నందు అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ నందు మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో Dr.MGR ఎడ్యుకేషనల్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ యూనివర్సిటి వారు నిర్వహించిన ప్రవేశపరీక్ష మరియు ప్రజంటేషన్ , ఇంటర్వ్యూ నందు ఉత్తమ ప్రతిభ కనబరచి ఎంపిక కావడం మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ మీద ఉన్న ఆసక్తితో అదే విభాగం నందు ఉన్నత చదువు కొనసాగించడం సంతోషించదగిన విషయం అని ఏమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, నరేందర్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన న్యాల్కల్ మండల బీజేపీ శ్రేణులు



**జహీరాబాద్ వెలుతురు మార్చి 11:**
ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సి. అంజిరెడ్డి మొట్టమొదటిసారిగా జహీరాబాద్ వచ్చిన సందర్భంగా న్యాల్ కల్ మండలం బిజెపి మండల అధ్యక్షులు మల్లేశం గంగ్వార్, మాజీ మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో వారికి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షురాలు గోదారి అంజిరెడ్డి లకు ఘన స్వాగతం పలికారు. వారికి షాలువ కప్పి ఎమ్మెల్సిగా విజయం సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు వారికి శు భాకాంక్షలు తెలిపిన వారిలో యువ మోర్చా అధ్యక్షులు విష్ణు సునర్, శ్రీధర్, మహారాజ్, వీర రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉంన్నారు.

# ఈ ఎస్ ఐ ఆసుపత్రిలో గోల్మాల్....




**జహీరాబాద్ వెలుతురు మార్చి 11:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని గల ఈ ఎస్ ఐ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న ఓ మహిళా ఉద్యోగి ఆసుపత్రిలో ఉద్యోగం ఇపిస్తానని ఆశ చూయించి ఒక్కరి నుండి సుమారు 2 నుండి 3 లక్షల వరకు వసులు చేసి చేతులు దులుపుకుంది. ఇలా జహీరాబాద్ ప్రాంతానికి చెందిన ఎంతో మంది నుండి డబ్బులు వసూలు చేసింది. కానీ బాధితులకు మాత్రం అట్టు జాబు లేదు ఇటు డబ్బులు ఇవ్వటం లేదు. కావున పై స్థాయి అధికారులు స్పందించి జాబ్ లేదా మా డబ్బులు మాకు ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.

# మాజీ సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

- సుర్వీ యాదయ్య గౌడ్

● శాసన మండలి ప్రతి పక్ష నేత మధు సుధాన చారి కలిసిన సర్పంచుల సంఘం సభ్యులు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11**



హైదరాబాద్ మినిస్టర్ క్వటర్స్ లో మంగళ వారం నాడు శాసనమండలి డిప్యూటీ ఛైర్మెన్ బండ ప్రకాష్ మరియు బీఆర్ ఎస్ పార్టీ భవన్ లో శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధు సుధన చారి,మాజీ మంత్రి వర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి , ఎంఎల్సీ కల్వకుంట్ల కవిత లను సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,సిద్ధిపేట జిల్లా జాక్ నాయకులు నెమలి సుభాష్ గౌడ్, వరంగల్ జిల్లా జాక్ నాయకులు మోడెం విద్యాసాగర్,బోట్ల రవి, సూర్యాపేట జిల్లా జాక్ నాయకులు కేశబోయిన మల్లయ్య,కొడంగల్ మండలం నరసింహనాయక్,యాదాద్రి బోనగిరి జిల్లా జాక్ నాయకులు లావణ్య, అరుణ,రెక్కల ఇంద్ర లు కలిసి వినతి పత్రంను అందజేశారు,ఈ సందర్బం గా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ నేడు జరుగనున్న శాసనసభ సమావేశలా దృష్ట్యా వారికి పెండింగ్ బిల్లుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని ఇప్పటికి ప్రభుత్వం గతంలో మేము అధికారంలోకి వస్తే వెంటనే బిల్లు చెల్లిస్తామని మోసపూరితమైన వాగ్దానాలు చేయడం జరిగిందన్నారు,అలాగే మంత్రి సీతక్క సర్పంచ్ లను గత ప్రభుత్వం మోసం చేస్తోంది మేము అధికారంలోకి వస్తే వెంటనే సర్పంచుల బిల్లులు చెల్లిస్తామని హామీలు ఇచ్చి కనీసం సర్పంచ్ లు పడే బాధలకు స్పందన కూడా చేయడం లేదని విమర్శించారు, మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ ల సమస్యలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు కానీ రాష్ట్రంలో దాదాపు 12,000 మంది సర్పంచులు రోజుకు ఒకచోట ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఏర్పడుతున్న పట్టింపు లేనట్టు ముసలి కన్నీరు కారుస్తుందని యాదయ్య గౌడ్ తెలిపారు,దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వాన్ని చట్ట సభలలో ప్రతిపక్ష హెూదాలో నీలాదియ్యాలని వారిని వేడుకుంటున్నామని యాదయ్య గౌడ్ తెలిపారు,

# బడుగు బలహీన వర్గాలకు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 11:**
రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానలో నాలుగు ఎమ్మెల్సీలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు నిజమైన న్యాయం చేసిందని సంస్థాన్ నారాయణపూర్ మండలం కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు రత్తపల్లి యాదయ్య కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎంపిక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తలకు గుర్తింపునిచ్చింది స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలు కి అధిష్టానం ఎమ్మెల్సీ స్థానాన్ని కట్టబెట్టడం నిజమైన కార్యకర్తను నాయకునిగా తయారు చేసేది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టడం దానికి ప్రతిఫలంగా నేడు బడుగు బలహీనవర్గలకు న్యాయం చేసింది. అలాగే రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని పార్టీ కోసం పని చేసిన వ్యక్తులు బడుగు బలహీన వర్గాల అధిక సంఖ్యలో సీట్ల కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానానికి, రాహుల్ గాంధీకి,జాతీయ అధ్యక్షుడి మల్లికార్జున ఖర్గేకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో కూడా కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవులు ప్రభుత్వ పదవులు ఇవ్వాలి అని అధిష్టానం ని కోరారు. అద్దంకి దయాకర్,శంకర్ నాయక్ విజయశాంతి లకు కేటాయించడం, అలాగే సిపిఐ అధిష్టానం నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ పట్ల పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు ఎండి నహీం షరీఫ్ , చిలుకూరి శ్రీనివాస్, సూర్వి ముత్యాలు, ఏర్పుల సుదర్శన్, బద్దుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో దద్దరిల్లిన ఎమ్మెల్సి అంజిరెడ్డి విజయోత్సవ ర్యాలీ...




**జహీరాబాద్ వెలుతురు మార్చి 11:**



ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవ చేస్తానని బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు పట్టభద్రులు ఎమ్మెల్సీ గా ఎన్నికైన మొదటిసారి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని పట్టణ బీజేపీ అధ్యక్షులు పూల సంతోష్ ఆధ్వర్యంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డికి బీజేపీ నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బైపాస్ రోడ్ నుండి శివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఉన్న మానసా దేవి - 1008 నాగదేవత ఆలయం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం కు వచ్చిన సందర్బంగా ఆయనకు వేద విద్యార్థుల ఆశీర్వచనాలతో ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ లో నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని నాతోపాటు ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయన కోరారు అదేవిధంగా ఎమ్మెల్సి ఎన్నికలో నాకు మద్దతు తెలిపిన ట్రాస్మా పాఠశాల యజమానుల సంఘానికి, నిరుద్యోగులకు, బిజెపి కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఎల్లవేళలా మీ అందరికి అండగా ఉండి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. చివరిలో బర్ధిపూర్ ఆశ్రమ పీటాధిపతి అవదూత గిరి స్వామి శాలువాతో ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, జనార్ధనరెడ్డి, మల్లికార్జున్ పాటిల్, అరుణ కౌలాస్, మఠం విశ్వనాథ్, అప్పం శ్రవణ్, బొగ్గుల సంతోష్, జీవన్, నరేష్ పాటిల్, సురేష్ పూరి, పాలింకర్, సంతోష్ అప్పం, రమేష్, అర్చన, శారద, సుచిత్ర, గంజి, మంజులత, అనిత, స్వామి, శోభ రాణి, ఉమా రాణి, తదితరులు పాల్గొన్నారు.

# జహిరాబాద్ మార్కెట్ ఆవరణ లో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటుకు కృషి

● మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ సాయి చరణ్

**జహీరాబాద్ వెలుతురు మార్చి 11:**



జహిరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏర్పాటు అయి ఏడాది పూర్తయిన సందర్భంగా చైర్మన్ ఎ సాయి చరణ్, డైరెక్టర్లు,శాఖ సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటుకు సంబంధించి తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు నరేష్ గౌడ్, శేఖర్, వంశీ రాజ్, శంకర్ పటేల్, ఆఖీల్ హహ్మద్, జాపార్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు, మంచిర్యాల, మార్చి 11**
రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బదిలీపై వచ్చిన అంబర్ కిషోర్ ఝా ఐ.పి.ఎస్., డి.ఐ.జి. ను రామగుండం పోలీస్ కమిషనరేట్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ఆదిలాబాద్ నూతన ఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 11:**
నూతన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అఖిల్ మహాజన్ ను స్థానిక డిపిఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు అంశాలపై వారు చర్చించారు. పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బిజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్ లాలా మున్నా జోగు రవి.రఘుపతి . రాజేష్. మహేందర్. భీమ్సేన్ రెడ్డి. రత్నాకర్ రెడ్డి సూర్య కిరణ్. అశోక్ రెడ్డి. తదితరులు ఉన్నారు.

## మహిళా చైతన్యంతోనే ఆర్థిక అభివృద్ధి

● అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 11:**
మహిళా చైతన్యంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మహిళా దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు రాజకీయంగా మహిళలు ఎదగాలని ఆలోచనతోనే కేంద్ర ప్రభుత్వము 50 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టారని ఆయన అన్నారు గ్రామీణ స్థాయి నుంచి ఎమ్మెల్యే ఎంపీ వరకు రాజకీయాల్లో మహిళలు రాణించాలని ఆయన కోరారు మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆలోచనతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి సోలార్ తో విద్యుత్ ఉత్పత్తి చేసేలా రాయితీపై సోలార్ ప్లాంట్లు మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆశించారు ఈ కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై ఒత్తిడి తెస్తాం

● అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 11:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు నియోజవర్గానికి 3500 ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిన ఒక్క ఇల్లుకు పునాది పడలేదని ఆయన అన్నారు ఏ గ్రామంలో ఎవరికి మంజూరు చేశారనేది కూడా తెలియదన్నారు ఆరు గ్యారంటీ అమలుపై శాసనసభలో ఎండగడతామని ఎమ్మెల్యే అన్నారు రాష్ట్ర సమస్యలపై ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీని కలిస్తే రాష్ట్ర వాటా చెల్లించకపోవడం వల్ల అమలు కానీ కేంద్ర పథకాలపై సమీక్షించుకోవాలని సూచించారని ఆయన అన్నారు గత బడ్జెట్లో కేటాయించిన నిధులను సైతం ఇవ్వకపోవడంతో అనేక పథకాల అసంపూర్తిగా మిగిలిపోయాయని ఆయన అన్నారు వచ్చే బడ్జెట్లో పథకాల వారిగా నిధులు కేటాయించి అమలు అయ్యేలా చూడాలని ఆయన అన్నారు కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల ప్రవీణ్ .జోగు రవి రత్నాకర్ రెడ్డి లాలమున్న. భీమ్సెన్ రెడ్డి ముకుందరావు సతీష్ తదితరులు ఉన్నారు

# యువకుని ఆత్మహత్య...



**వెలుతురు మంచిర్యాల మార్చి 11**

బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రానికి చెందిన అబ్బర్ల మహేష్ సోమవారం రాత్రి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నెన్నెల ఎస్సై కుందారపు ప్రసాద్, మృతుని తండ్రి అబ్బర్ల విజయ్ తెలిపిన వివరాల ప్రకారం మహేష్ గత కొద్ది రోజులుగా ఏదో విషయం గురించి భయపడుతూ, రాత్రి సమయంలో నిద్రలోంచి ఉలిక్కిపడి లేస్తూ చనిపోతా అనేవాడని, సోమవారం సైతం కూడా ఇంట్లోనే ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబ సభ్యులు అడ్డుకున్నా రన్నారు. అనంతరం ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మహేష్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లి పోయడని, ఉదయం నెన్నెల గ్రామ శివారులోని మామిడి చెట్టుకు క్లచ్ వైర్ తో ఉరి వేసుకొని చనిపోయి ఉండటంతో అటుగా వెళ్లిన వ్యక్తులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మృతుని తండ్రి విజయ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నెన్నెల ఎస్సై ప్రసాద్ వివరించారు.

## రాష్ట్ర నాయకుల చిత్రపటాలకు బెల్లంపల్లిలో పాలాభిషేకం

- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, బెల్లంపల్లి ఎమ్మెల్యే,



**వెలుతురు, మంచిర్యాల , మార్చి 11**

బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అధునాతన ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం 200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడంతో పాలాభిషేకం చేశారు. బెల్లంపల్లికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాముఖ్యత ఇస్తుందనడానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో అన్ని రంగాల్లో దూసుకు పోతుందని అన్నారు. గత పదేళ్ల పాలనలో బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషి వల్ల బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టిందని అన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు ముచర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, యువ నాయకురాలు ముత్తమళ్ళ కావ్యజ్యోతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్క్స్, అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక పోరాటాల నిర్వహించాలి.


- జి ఆర్ అంబేద్కర్ హైకోర్టు న్యాయవాది.



**వేములవాడ వెలుతురు మార్చి 11:**

భారతదేశ సమకాలీక ప్రస్తుత పరిస్థితులలో అంబేద్కర్ మార్క్స్ స్ఫూర్తితో సామాజిక విప్లవ పోరాటలు నిర్వహించాలనిహైకోర్టు న్యాయవాది జి ఆర్ అంబేద్కర్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశాల సందర్భంగా స్థానిక మంజునాథ్ హాల్లో దళిత ఉద్యమం దశాదిశా అనే అంశం పైన సదస్సు మంద సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. జి ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రస్తుత భారతదేశంలో మార్క్స్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేయుటకు యువత సామాజిక విప్లవస్ఫూర్తితో ముందుకు రావాలని ఆయన అన్నారు. రిజర్వేషన్ల ద్వారానే దళితులకు సామాజిక న్యాయం జరుగుతది అనుకోవడం నీళ్లు లేని బావిలో నీళ్లను చూడడమే అని అన్నారు. రిజర్వేషన్లు అనేవి మేరకు సామాజికంగా గుర్తింపును తీసుకొస్తే కావచ్చు గాని సమాజంలో మనిషి యొక్క మాత్రం గుర్తింపు రాదు అని అన్నారు. కారులు మార్క్స్ వర్గ నిర్మూలన జరగాలని కోరుకుంటే, కుల నిర్మూలన కావాలని అంబేద్కర్ కోరుకున్నాడు. దళితులకు కావాల్సింది వృత్తి స్వేచ్ఛ, వివాహ స్వేచ్ఛ, నివాసం కోసం సామాజిక ఉద్యమ పోరాటాలు మరింత ఉధృతం కావాలని ఆయన కోరారు. దళితుల ఇండ్లు ఊరికి చివర కాదు దళితుల ఇండ్లు ఊరు మధ్యలో ఉన్నప్పుడే సామాజిక న్యాయం జరిగినట్టు అని అన్నారు. దేశ సంపదలో దళితుల వాటా, రాజ్యాధికార, సామాజిక పోరాట నిర్వహించడం కొరకు సామాజిక ఉద్యమ శక్తులన్నీ ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సలిగంటి శ్రీనివాస్, రాజ్ కుమార్, కే సహదేవ్, బి లక్ష్మీపతి, జేరుపోతుల కుమార్ స్వామి, రత్నకుమారి, ఇనుగురాల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ దొరికిన ఆదిలాబాద్ విద్యా సంక్షేమ ఇంజనీర్ శంకర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 11**

"ఆదిలాబాద్ పట్టణం లోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల యొక్క భవనం నిర్మాణానికైన రెండు కోట్ల రూపాయల బిల్లును మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి ఉద్దంతం ఇది,ఆదిలాబాద్ పట్నం లో నిర్మించిన మైనార్టీ బాలికల భవనం బిల్లు ను అనుకూలతను చూపినందుకు ఫిర్యాదుదారుడి నుండి మొదటగా రెండు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి, ఫిర్యాదుదారుడి అభ్యర్థన మేరకు దానిని ఒక లక్ష రూపాయలకు తగ్గించి, మొదటి విడతగా రూ.50,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన ఆదిలాబాద్ పట్టణంలోని విద్యా , సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (EWIDC) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ – జిన్నంవర్ శంకర్ కాగా ఏ అధికారి అయినా "లంచం అడిగితే 1064కు డయల్ చేయండి" అని ఏసీబీ అధికారులు తెలిపారు,

# కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు పంపిణీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల మార్చి 11**

ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో కంటి అద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 20 మంది విద్యార్థులకు జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, వైద్య అధికారులతో కలిసి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 568 పాఠశాలలు ఉండగా ఇందులో 164 రెసిడెన్షియల్ పాఠశాలలలో 8 ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 1 వేయి 274 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరందరికీ కంటి వైద్య నిపుణులు డా. యశ్వంత్ రావు, డా. చంద్రబాన్, డా. శిల్ప శ్రీ, ఆప్తాల్మిక్ అధికారులు శంకర్, భాస్కర్రెడ్డిల ద్వారా ఫిబ్రవరి నెలలో ప్రభుత్వాసుపత్రిలో తిరిగి పరీక్షలు నిర్వహించి అద్దాల కోసం వివరాలు పంపించడం జరిగిందని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని



బృందాల ద్వారా గుర్తించి కంటి వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, కంటి అద్దాలను తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. కంటి సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లు మార్చుకోవాలని, ఏదైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే ఆర్.బి.ఎస్.కె. బృందాల ద్వారా గుర్తించి ప్రభుత్వపరంగా చికిత్సలు పొందాలని తెలిపారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు, వేసవికాలంలో వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని 1 వేయి 241 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా. అనిత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డా. యశ్వంతరావు, వైద్యాధికారులు డా. ప్రసాద్, డా. కృపాబాయి, డా. అశోక్, డా. శ్వేత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జైపూర్ పవర్ ప్లాంట్ లో మరో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



**వెలుతురు మంచిర్యాల మార్చి 11**

40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలిని వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలిని ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్. తో ఒప్పందం సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి భవన్ లో మార్చి 11, 2025 మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంటును అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

**ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు...**

ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతో పాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016 లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

# సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం పాటను రద్దుచేసి, నేరుగా సింగరేణి సంస్థకి కేటాయించాలి

- టి ఎన్ టి యు సి, నాయకుల డిమాండ్.

**వెలుతురు మంచిర్యాల మార్చి 11**

సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంపాటను రద్దుచేసి, నేరుగా సింగరేణి సంస్థకె కేటాయించాలని టిఎన్టియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు, సింగరేణి బొగ్గు గనుల కార్మికోద్యమానికి 126 సంవత్సరాల చరిత్ర ఉందని, ఎన్నో పోరాటాల, ఉద్యమాల, త్యాగాల ఫలితమే, నేడు సింగరేణి కార్మికులు అనుభవిస్తున్న హక్కులు, సౌకర్యాలని అన్నారు. ఉపాధి కల్పనకు కల్పతరువు, తెలంగాణ కొంగుబంగారం, సింగరేణిలో ప్రస్తుతం సంస్కరణల పుణ్యమా అని, ఉన్న ఉద్యోగాలు ఊడ గొడుతూ, ఉపాధినిచ్చే భూగర్భ గనుల స్థానంలో ఓపెన్ కాస్ట్ గనులు వచ్చాయని, ఉరికి ఉద్యోగాలు సాధించుకున్న గని కార్మిక వర్గం సింగరేణిలో హక్కుల కోసం అడిగే గొంతులు అనిచివేయబడుతున్నాయని, సస్పెండ్, చార్ సీట్లు, నిత్య కృత్యమై నాయని అన్నారు. హక్కుల కోసం కార్మిక వర్గం పక్షాన ఉండవలసిన జాతీయ కార్మిక సంఘాలు, యాజమాన్యం సంకలో చేరాయని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు అమలు జరుపుతున్న పారిశ్రామిక, విధానపరమైన కార్మిక వ్యతిరేక విధానాల పట్ల, ముఖ్యంగా జాతీయ కార్మిక సంఘాలకు చిత్తశుద్ధి కరువైందనీ, దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం దేశ పారిశ్రామిక రంగాన్ని, గంపగుత్తగా అమ్మి వేస్తుంటే, నామ మాత్రంగా బంధు పిలుపునిచ్చి, చేతులు దులుపుకునే పరిస్థితి కి, జాతీయ సంఘాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, రంగాల్లో వీరే, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు, సింగరేణిలో సైతం వీరు ఉన్నారు, కానీ విధానపరమైన ఉద్యమాలు నిర్మించటంలో విఫలమయ్యారని, ప్రైవేటీకరణ నుండి ఒక్క జాతీయ పరిశ్రమను,సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని ఎం ఎం డి ఆర్ ను ఆపలేకపోయారని అన్నారు. పాలకవర్గ పార్టీలు ఆగిపోతే నెట్టడం, సాగిపోతే తిట్టడం, వీరికి అలవాటుగా మారిందని, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా ఉన్న, సింగరేణిలో అడుగున ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ,




ఔట్సోర్సింగ్, జరుగుతున్న, అడ్డుకోలేకపోయా రని అన్నారు. గతంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, ఇప్పుడు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన తర్వాత, కేంద్రం ప్రవేశపెట్టిన బొగ్గు బ్లాక్ ల వేలం పాటలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనాలని చెప్పడం వలన కార్మిక వర్గానికి వీరి నిజ స్వరూపం బట్టబయలైందని, కార్మిక వర్గం ఇక వీరిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. సింగరేణిలో ఉన్న బొగ్గు బ్లాకులను వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని, డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గు గనులను వేలం పాటలో లేకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిఎన్టియుసి ఆధ్వర్యంలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ, మణి రామ్ సింగ్, గద్దల నారాయణ, జీవరత్నం, బొల్లు మల్లయ్య, డి, రాజయ్య, ఎం వెంకటస్వామి, ఎం, గోపాల్, బి, సత్యనారాయణ, ఓదెలు, మహేష్ యాదవ్, పి, రమేష్, ఎండి పాషా, తిరుపతి, పి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో సొమ్ము కేంద్రానిదైతే... రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుంది...

- అభివృద్ధి పనుల పేరిట, ఆరు గ్యారెంటీలు, . 420 హామీలు, బూటకపు మాటలతో కాంగ్రెస్ నేటికీ ప్రజలను మోసం చేస్తుంది..
- గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చోద్యం చూస్తుంది
- కేంద్ర ప్రభుత్వ ఈజీఎస్ పనులే నేడు గ్రామాల అభివృద్ధికి పెద్ద దిక్కుగా మారాయి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..

**కరీంనగర్ వెలుతురు మార్చి 11:**

కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని , గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ కాంగ్రెస్ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం రోజున వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు పనులను గంగా డి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను , ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన



దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామపంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నాయని , గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయన్నారు. ఉపాధి హామీ పనులతోనే గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు , వీధి దీపాలు , మరుగుదొడ్లు , డంపు యార్డ్ , పల్లె ప్రకృతి వనాలు , స్మశాన వాటికలు లాంటివి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నా యన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరుగ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు , ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలన్నారు. గ్రామాల్లో మండలాల్లో అభివృద్ధి పనుల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను , మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహా రాజు ఆదిరెడ్డి పెద్ది మల్లారెడ్డి గొడుగు వినోద్ శ్రీనివాస్ యాదవ్ దాసరి భాస్కర్ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ కొండల్ రెడ్డి ముత్యాల రవీందర్ తిరుమల్ మారం తిరుపతిరెడ్డి హరీష్ ఉట్ల కుమార్ మహంకాళి శ్రీనివాస్ పోలువదలు భూతు అధ్యక్షులు కర్రె నాని మోటం శ్రీనివాస్ పూదరి అనిల్ కర్ర రమణారెడ్డి కొలి పాక శ్రీనివాస్ గూడపు శివ ప్రశాంత్ రాజు పాల్గొన్నారు



## కవితక్కకు చెక్ పెట్టేందుకు రాములమ్మ..




**హైదరాబాద్, మార్చి 11, ( వెలుతురు)**
విజయశాంతిని ఏ విధానంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించారు? దీని వెనక కాంగ్రెస్ పాటించిన విధానాలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుస్తున్నాయి. వీటిని స్వయంగా విజయశాంతే చెప్పారు. ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి ఆమె శాసనమండలికి సోమవారం వెళ్లారు. ఆమె వెంట వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. ఈ క్రమంలోనే ఆమెను మీడియా ప్రతినిధులు కలిసి పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఆమె వాటికి స్పష్టమైన సమాధానాలు చెప్పారు..” నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. శాసనమండలి లో ప్రభుత్వం తరఫున నేను మాట్లాడతాను. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. మండలిలో కవితకు సభ్యత్వం ఉంది. నాక్కూడా అందులో ఇప్పుడు సభ్యత్వం లభించింది. నేను ఒక ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చాను. నా వాణి నేను వినిపిస్తాను.. కవిత బీసీ వాదం ఎత్తుకుంటే.. బీసీనైన నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. మండలిలో ప్రభుత్వంపై విమర్శలు చేసే విపక్షాలకు సరైనతీరుగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై కూడా ఉంది. ఒకరకంగా కవితకు నేను ఏంటో చూపించాల్సిన అవసరం ఉందని” విజయశాంతి పరోక్షంగా వ్యాఖ్యానించారు.విజయశాంతిని శాసనమండలికి పంపించడానికి ప్రధాన కారణం.. కవితకు దీటైన నాయకురాలు ఉండాలని.. అందువల్లే కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని మండలికి పంపించిందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక ఇదే సమయంలో విజయశాంతి కూడా కవితకు పోటీ ఇస్తానని చెప్పడం.. నేనంటే చూపిస్తానని వ్యాఖ్యానించడం.. సంచలనం కలిగిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ పై విడుదలైన అనంతరం కవిత శాసనమండలిలో బీసీ వాదం వినిపిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క మహిళ నాయకురాలు కూడా కవితకు దీటుగా సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అందువల్లే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయశాంతిని ఎమ్మెల్సీగా నియమించింది అని తెలుస్తోంది. ఇక ఇదే విషయంపై విజయశాంతి కూడా క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతోనే తనను ఎమ్మెల్సీ చేశారని వ్యాఖ్యానించారు. అయితే ఎమ్మెల్సీగా గెలిచారు కాబట్టి.. మంత్రివర్గంలో అవకాశం దక్కుతుందా అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. లెట్స్ వెయిట్ అండ్ సి అని విజయశాంతి బదులు ఇచ్చారు. అంటే ఈ లెక్కన విజయశాంతి త్వరలో మంత్రి కూడా కాబోతున్నారని తెలుస్తోంది. అయితే విజయశాంతికి మంత్రిత్వ శాఖ ఇస్తే మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారు ఊరుకుంటారా? అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేయరా? అనే ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.


## ఖమ్మం మధురా నగర్ లో దారుణం....!

- ప్రైవేట్ సైన్యంతో బాకీ వసూళ్లకు దౌర్జన్యం
- మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తించిన 8 మంది వ్యక్తులు,ఇద్దరు మహిళలు....
- ఇంట్లో నగదు,బంగారం,ఎత్తు కెళ్ళి విచక్షణ రహితంగా దాడి....

**ఖమ్మం మార్చి 11, ( వెలుతురు) :**
ఖమ్మం మధుర నగర్ రోడ్ నెంబర్ వన్ లో దారుణం చోటుచేసుకుంది. బ్రెయిలర్ కోళ్ల వ్యాపారం కోసం అప్పు తీసుకున్నందుకుగాను తిరిగి ఇవ్వాలని ఓ ఇంటిపై ప్రైవేట్ సైన్యం దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసింది. 2024 ఏప్రిల్ నుండి 2025 ఏప్రిల్ లోపు అప్పు చెల్లించాల్సి ఉండగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ ద్వారా తీవ్రంగా నష్టపోయామని ఇల్లు పూర్తిగా అమ్మి అప్పు తీరుస్తామని చెప్పినా సరే ప్రైవేట్ వ్యక్తులు ఇంట్లోకి చొరబడి మహిళలని విచక్షరహితంగా దాడి చేసి , మొదటి అంతస్తు నుండీ ఇడ్చు కెళ్ళి దాడి చేసిన సంఘటన ఖమ్మం నగరంలో సంచలనం కలిగించింది. మధుర నగరకు చెందిన నర్వనేని నరేష్ నైమిశా దంపతులు, 2024లో మధ్యవర్తులు పోచం అప్పారావు భాస్కర్ సొందు ద్వారా హైదరాబాద్ ఐటి ఏఎస్ఐగా పనిచేస్తున్న రాజ్య నాయక్ పేరు తో నుండి ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా లోన్ పొంది అప్పు తీసుకున్నారు. అప్పు కూడా మధ్యవర్తుల ద్వారా నరేష్ నైమిశ ఇంటి పేరు తో వున్న రిజిస్ట్రేషన్, వారికి లోన్ రాధను నమ్మ బలికి పోలీసు అధికారి గా ఉన్న రాజ్య నాయక్ పేరు తో బ్యాంకులో వారి ఆస్తిని తాకట్టు పెట్టి వారికే అమౌంట్ ఇచ్చి ఆస్తిని కాల్ చేసేందుకు సదరు వ్యక్తులు ప్రయత్నం చేశారు. వారి ఆస్తి కొనుగోలు కోసం ఇతరులు ఎవరొచ్చినా సరే భయభ్రాంతులకు గురిచేసి ఆర్థికంగా దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని బాధ్యత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ క్షణమైనా తమపై దాడి చేసి హత్య చేసే అవకాశం ఉందని తక్షణమే తమని రక్షించాలని వేడుకున్నారు.

# పాక్‌లో ప్రయాణికులతో రైలు కిడ్నాప్

- బలూచీ తీవ్రవాదుల దుశ్చర్య
- సైనిక చర్యకు దిగితే ప్రయాణికులను లేపేస్తామని హెచ్చరిక






**లాహోర్,మార్చి11( వెలుతురు):**
పాకిస్థాన్‌లో రైలు హైజాక్‌కు గురైన ఘటన కలకలం సృష్టిస్తోంది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని వేర్పాటువాదులు ప్రయాణికుల రైలుపై దాడి చేశారు. వందల మందికి పైగా ప్రయాణికులను బందీలుగా తీసుకున్నామని ప్రకటించుకున్నారు. బలోచిస్థాన్‌లోని క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై వేర్పాటువాదులు భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలోచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రింద్ వెల్లడించారు. ఈ ఘటన గురించి తెలియగానే అత్యవసర చర్యలు తీసుకోవాలని స్థానిక యంత్రాంగాన్ని ప్రభుత్వం ఆదేశించింది. వేర్పాటువాద మిలిటెంట్ గ్రూప్ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఈ దాడికి బాధ్యత ప్రకటించుకుంది. తాము బందీలుగా తీసుకున్నవారిలో భద్రతాసిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది. పక్కా ప్లానింగ్‌తో ఆ గ్రూప్ రైల్వేట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. దాంతో మిలిటెంట్లు వెంటనే రైలును తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ప్రయాణికులందరినీ బంధించారు. ఈ దాడిలో ఆరుగురు మిలిటరీ సిబ్బంది మృతి చెందినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది. తమపై ఏదైనా మిలిటరీ ఆపరేషన్‌కు ప్రయత్నిస్తే.. ప్రయాణికులందరినీ చంపేస్తామని బెదిరించింది. ఈ ఘటనలో రైలు డ్రైవర్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. బందీలను విడిపించేందుకు పాక్ భద్రతాబలగాలు యత్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వేలైన్లు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. సాయుధులు ప్రధాన హైవేను స్తంభింపజేసి బస్సులో నుంచి ప్రయాణికులను కిందకు దించి వారి గుర్తింపు కార్డులను చూసి మరీ కాల్చిచంపిన ఘటనలు చోటుచేసుకున్నాయి. బలోచ్ ప్రజల స్వయంనిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి ప్రత్యేక ప్రాంత ఆవిర్భావాన్ని కోరుతూ బీఎల్‌ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకే దీన్ని ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. బలోచిస్థాన్ ప్రాంతం నైరుతి పాకిస్థాన్, ఆగ్నేయ ఇరాన్, దక్షిణ అఎ÷–గానిస్థాన్‌లలో వ్యాపించి ఉంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చైనా–పాకిస్థాన్ ఆర్థిక నడవా బలోచిస్థాన్ ద్వారా వెళ్తుండటం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సిపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ ప్రభుత్వం ఆశిస్తుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదొక ఎత్తుగడ అని, దీనివల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు భావిస్తున్నారు. సిపెక్‌కు సంబంధించిన ప్రాజెక్టులు, సిబ్బందిపై ముఖ్యంగా చైనీయులపై ఇటీవల దాడులు అధికమయ్యాయి. బలోచ్ వేర్పాటువాదాన్ని పాకిస్థాన్ ఉక్కుపాదంతో అణచివేస్తుండటంతో పరిస్థితులు మరింత జటిలంగా మారుతున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ లెక్కల ప్రకారం 2011 నుంచి దాదాపు పదివేల మంది బలోచ్ ప్రజలు అదృశ్యమయ్యారు.

# తీన్మార్ మల్లన్న కోసం హరీష్ రావు ఆపరేషన్

**హైదరాబాద్, మార్చి 11, ( వెలుతురు)**
తెలంగాణ లో ప్రాంతీయవాదం ముగిసి కులవాదం పడక విప్పడంతో, ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ బీసీ నినాదం బాగా వినిపిస్తోంది.2028 తెలంగాణ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది.తెలంగాణ లో ప్రాంతీయవాదం ముగిసి కులవాదం పడక విప్పడంతో, ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ బీసీ నినాదం బాగా వినిపిస్తోంది.2028 తెలంగాణ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది. దీంతో తెలంగాణలో బీసీ కులాల నాయకులకు డిమాండ్ పెరుగుతోంది. బీసీ నినాదం ఎత్తుకొని రెడ్లను, కాంగ్రెస్ నేతలను నానా బూతులు తిట్టిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను ఆకట్టుకునే పనిలో పడింది బి ఆర్ ఎస్. ఈ విషయంలో చాలా వేగంగా పావులు కదిపిన కెసిఆర్, హరీష్ రావు ద్వారా మల్లన్న చుట్టూ కొందరు బిఆర్ఎస్ బీసీలను ప్రవేశపెట్టారు. తద్వారా మూడు ఏళ్ల ముందే చింతపండు నవీన్ ని ఫిక్స్ చేసే వ్యూహం పన్నింది బి ఆర్ ఎస్ పార్టీ.ఎవరు మాటలెక్కువ మాట్లాడగలుగుతారో, ఎవరు మాటలతో ప్రత్యర్థుల్ని చీల్చి చెండాడగలుగుతారో వాళ్లే తెలంగాణలో రాజకీయం చేయగలుగుతారు. మరే రాష్ట్రంలోనూ ఇలాంటి పరిస్థితి ఉండదు. నాయకుడు అనే వాడు ఏం చేసినా చేయకపోయినా అద్భుతంగా మాట్లాడితే చాలు తెలంగాణలో పొలిటికల్ లీడర్ గా సెటిలైపోవచ్చు. కెసిఆర్ అడ్వాంటేజ్ కూడా అదే. అద్భుతమైన మాటకారి అయిన చంద్రశేఖర రావు ఆ మాటలతోనే ఉద్యమం నడిపాడు, ఆ మాటలతోనే పది ఏళ్ల పాలన చేశాడు. ఇదే ఫార్ములా ఫాలో అయ్యి రేవంత్ రెడ్డి కూడా టిడిపి నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యాడు. చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న మీడియాలో ఓ చిన్న ఉద్యోగాన్ని వదులుకొని ఈ నోరు పెట్టుకునే ఏకంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ కూడా అయ్యాడు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఓటమికి పది కారణాల్లో తీన్మార్ మల్లన్న కూడా ఒకడు. కెసిఆర్ కుటుంబంపై మల్లన్న నెగిటివ్ ప్రచారం ఎన్నికల్లో కాంగ్రెస్ కి చాలా ఉపయోగపడింది. అప్పటి పిసిసి అధ్యక్షుడు, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మల్లన్నకు ఫండింగ్




చేసి, ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చి నిత్యం కెసిఆర్ ని తిట్టిస్తూ ఉండేవారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నేతలే చెప్తున్నారు. తీన్మార్ మల్లన్న అనే అనామకుడి కి అన్ని రకాలుగా సహకరించి ఎమ్మెల్సీ స్థాయికి తీసుకొచ్చింది రేవంత్ రెడ్డి.ఎమ్మెల్సీ అయ్యాక చింతపండు నవీన్ కాంగ్రెస్ కి అడ్డం తిరిగాడుబీసీ నినాదం ఎత్తుకొని రెడ్లను నానా బూతులు తిట్టడం మొదలెట్టాడు. ఇప్పుడు కాంగ్రెస్ లో చాలామంది రేవంత్ ని నిందిస్తున్నారు. తీన్మార్ మల్లన్న అనే వాడిని తయారు చేసింది రేవంత్. ఇప్పుడు అతనే కాంగ్రెస్ పరువు తీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు తీన్మార్ మల్లన్న పై దాడులు చేయించి, కేసులు పెట్టించి, జైల్లో వేసి నా నా రకాలుగా హింసించిన కేసీఆర్%ా%. ఇప్పుడు హఠాత్తుగా వ్యూహం మార్చాడు. చింతపండు నవీన్ కాంగ్రెస్ కి అడ్డం తిరగ గానే%ా%. అతన్ని తన వైపు లాక్కోవాలని నిర్ణయించాడు కేసీఆర్.ఆ పనిని హరీష్ రావుకు అప్పజెప్పాడు. హరీష్ రావు అనుచరుల్లో కొందరు బీసీలు వెంటనే మల్లన్న చెంతకు చేరారు. తెలంగాణలో ఇక ప్రత్యేక రాష్ట్ర వాదన పనిచేయదని, ఆంధ్రా వాళ్ళని తిట్టి తెలంగాణలో ఓట్లు వేయించుకునే ప్లాన్ ఇప్పుడు ఇక వర్క్ అవుట్ కాదని, రాబోయే రోజుల్లో జనాన్ని కులం పేరిట డివైడ్ చేయాల్సిన అవసరం ఉందని, అందుకే బీసీ నినాదం ఎత్తుకోవడం ద్వారా జనాభాలో అత్యధికంగా ఉన్న వారి ఓట్లను కొల్లగొట్టాలని పార్టీలు డిసైడ్ అయ్యాయి. నీలో భాగంగానే హరీష్ రావు అనుచరులు కొందరు తెలివిగా మల్లన్న పక్కన చేరారు. ఒకప్పుడు కెసిఆర్ ఆఫీసులో పనిచేస్తూ%ా%. అవినీతి ఆరోపణలపై గెంటి వేయబడిన ఒక బి ఆర్ ఎస్ బీసీ కార్యకర్త ఏకంగా ఇప్పుడు మల్లన్న పక్కన చేరాడు.అతనితోపాటు మరికొందరు బీసీ మాస్క్ తో తీన్మార్ మల్లన్న నీ కవర్ చేస్తున్నారు. అలాగే చింతపండు నవీన్ మూమెంట్స్ అన్ని ఎప్పటికప్పుడు హరీష్ రావుకు చేరవేస్తున్నారు. బీసీ ఉద్యమానికి కావలసిన నిధులు సమీకరించడం, ఇతరత్రా సహకారం బి ఆర్ ఎస్ ద్వారానే అందుతోంది. నవీన్ పక్కనబి ఆర్ఎస్ కార్యకర్తలు, హరీష్ రావు అనుచరు లను చూసి తెలంగాణ బీసీ నాయకులు షాక్ తిన్నారు. పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలన్నీ, కెసిఆర్ అవినీతిని ఎండగట్టి.. ఆ కేసుల్లో జైలు కెళ్ళి%ా% చివరికి మల్లన్న ఇలా వాళ్లతోనే చేతులు కలవడం చూసి ఆశ్చర్యపోతున్నారు. బీసీ సభలకు, ఇతరత్రా కార్య కలాపాలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ఇప్పుడు అర్థమైంది .కాంగ్రెస్ కి వ్యతిరేకంగా కెసిఆర్ ఈసారి బీసీలను రెచ్చగొట్టి%ా%. మల్లన్న ద్వారానే ఆ పని చేయిస్తున్నాడనేది చాలామంది చర్చించుకుంటున్నారు. ఏ ఆయుధాన్ని అయితే రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కేసీఆర్ పై ప్రయోగించాడో, అదే ఆయుధాన్ని ఇప్పుడు కేసీఆర్ కాంగ్రెస్ పై ప్రధానంగా రేవంత్ రెడ్డి పై ప్రయోగించబోతున్నారు. తీన్మార్ మల్లన్న రేవంత్ ఉచ్చు నుంచి బయటపడి కెసిఆర్ ఉచ్చులో చిక్కుకున్నాడు.


# పద్మశాలీలకు సీఎం రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- పద్మశాలి సంఘం నేతల డిమాండ్..

**కరీంనగర్ వెలుతురు మార్చి 11:**
హైదరాబాదులో ఇటీవల అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలను అవమానపరిచే విధంగా చేనేత మగ్గంపై కాళ్ళకు షూ వేస్కుకొని కూర్చోవడం పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశాయని మంగళవారం రోజున పద్మశాలి రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌరస్తా వద్ద చేనేత మగ్గం ను పసుపు నీళ్లతో శుద్ధిచేసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడిచర్ల రాజు మాట్లాడుతూ పద్మశాలిల మనోభావాలను దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డి తమ కులస్తులకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే పద్మశాలి చేనేతలకు రైతు భీమా తరహాలో చేనేత భీమా సౌకర్యం కల్పించి, సిఎం ప్రకటించిన రుణమాఫీ వెంటనే అమలు అయ్యే విధంగా జీఓ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం, ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు తేళ్ల చంద్రశేఖర్ ఎలిగేటి శ్రీనివాస్, దుబాల శ్రీనివాస్, గుంజేంటి శివకుమార్, ఘర్దస్ సతీష్, రాష్ట్ర నాయకుడు అడిచెర్ల శ్రీనివాస్, మాసం గణేష్, ఏలిగేటి శ్రీనివాస్ కమలాకర్ మామడాల ప్రభాకర్ సొల్లేటి శుభాష్ దుస సుధాకర్ కొండ రాజు రాజేశం చామనపల్లి పద్మశాలి సంఘం కార్యదర్శి దుడం శ్రీనివాస్, పద్మశాలి నాయకులు , కార్యకర్తలు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటకం.. ఐదవ స్థానంలో తెలంగాణ




**హైదరాబాద్, మార్చి 11, ( వెలుతురు)**
పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర పర్యాటక శాఖ విడుదల చేసిన 2024కు సంబంధించిన వార్షిక నివేదిక గణాంకాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి.దేశీయ టూరిస్టులు, విదేశీ పర్యాటకలకు సంబంధించిన వార్షిక నివేదికతో పాటు డిసెంబర్ నెల గణాంకాలను ఈ నివేదిక వేర్వేరుగా వెల్లడించింది. దేశీయ, విదేశీ టూరిస్టులను ఆకర్షించడంలో మెరుగైన ప్రదర్శనను కనబర్చింది. 2024 21,01,020 మంది దేశీయ టూరిస్టులను ఆకర్షించి దేశంలో టాప్‌బె నిలిచింది.23.92 శాతంతో ఢిల్లీ మొదటి స్థానంలో, 20.04 శాతంతో మహారాష్ట్ర రెండోస్థానంలో 7.43 శాతంతో కేరళ మూడోస్థానంలో, 6.99 శాతంలో తమిళనాడు నాలుగో స్థానంలో ఉండగా.. తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది. 2024 జనవరి–డిసెంబర్ మధ్య కాలంలో దేశంలో దేశీయ టూరిస్టులు 3,02,30,507 మంది పర్యటించారు.వీరిలో 6.95 శాతం మంది తెలంగాణలో పర్యటించారు. 2023లో 2,78,77,640 మంది పర్యాటకులను ఆకర్షించగా.. ఇందులో రాష్ట్రానికి వచ్చిన వారు 6.7 శాతం మంది అని కేంద్రం వెల్లడించింది. గతేడాది తెలంగాణలో పర్యటించిన పర్యాటకుల్లో పురుషులు 65.83 శాతం కాగా.. మహిళలు 34.17 శాతం ఉన్నట్లు పేర్కొంది.దేశీయ టూరిస్టులను ఆకర్షించడంలో 2024లో దేశంలో ఐదోస్థానంలో నిలిచిన తెలంగాణ.. విదేశీ పర్యాటకుల విషయంలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో విదేశీ టూరిస్టుల వార్షిక నివేదికలో టాప్ చోటు దక్కలేదు. అయితే గతేడాది డిసెంబర్ నెలలో మాత్రం తెలంగాణకు వచ్చే విదేశీ పర్యాటకులు పెరిగారు.2024– డిసెంబర్‌లో దేశానికి 10,28,765 మంది వచ్చారు. వీరిలో 4.67శాతం మంది తెలంగాణకు వచ్చినట్లు కేంద్రం చెప్పింది. దీంతో డిసెంబర్ జాబితాలో మాత్రం ఐద స్థానంలో నిలిచింది. తెలంగాణకు వస్తున్న విదేశీ పర్యాటకుల్లో ఎక్కువ మంది సెలవు రోజుల్లో గడపడానికి, వ్యాపార లావాదేవీల కోసం, మెడికల్ అవసరాల నిమిత్తం వచ్చే వారే ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇందులో అమెరికా నుంచి వచ్చిన వారు 24.38 శాతం, యూకే నుంచి 11.48 శాతం, ఆస్ట్రేలియా నుంచి 10.33 శాతం, బంగ్లాదేశ్ నుంచి 5.91 శాతం, కెనడా నుంచి 5.73 శాతం మంది ఉన్నారు. డిసెంబర్ నెలలో తెలంగాణకు వచ్చిన విదేశీ పర్యాటకుల్లో 54 శాతం మంది పురుషులు ఉండగా.. 46 శాతం మంది మహిళలు ఉన్నారు.

# ఎన్నికలప్రక్రి, ఓటర్ల జాబితాపై ఇసి స్పందన

- సమస్యలు తెలియచేయాలని పార్టీలకు సూచన




**న్యూఢిల్లీ,మార్చి11( వెలుతురు):**

దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే ఇసి దిద్దుబాటు చర్యలకు దిగింది. పార్లమెంట్‌లో కూడా సోమవారం విపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా, గుర్తింపు కార్డుల అంశంపై ప్రశ్నలు లేవనెత్తాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించి.. ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీనికి సహకరించాలంటూ రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చింది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని కోరింది. అందుకు సంబంధించి రాజకీయ పార్టీలకు సూచనలిచ్చింది. ఎన్నికల ప్రక్రియను మరింతగా బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షుడు, సీనియన్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీల సీనియర్ నేతలు అందించే కీలక సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది. పార్టీలతో సీఈవో, డీఈవో, ఈఆర్‌వోలు సమావేశం కావాలని.. ఆ సమయంలో వారు అందించే సమస్యలు, కీలక సూచనలను స్వీకరించి దానిపై నివేదిక ఏర్పాటు చేసి కమిషన్‌కు సమర్పించాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. వివిధ రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుండడంతో ఈసీ స్పందించింది. ఆయా స్థాయిలో పరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తాజాగా కోరింది.

# గండిపేట వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

- ఒక విద్యార్థి మృతి...మరో నలుగురుకి తీవ్ర గాయాలు
- వీరంతా ఎంజిఐటి విద్యార్థులుగా గుర్తింపు



**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):**

నగర శివారులోని గండిపేట మూవీ టవర్స్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందగా, హేమసాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి. ఎంజీఐటీ కాలేజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు కారులో నార్సింగి నుంచి నియోపొలిస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట నియో పోలీస్ సర్కిల్ ఆటోస్టాండ్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది . అతివేగంగా వచ్చి ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టడంతో కారు నాలుగు పల్టీలు కొట్టి తుక్కుతుక్కయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడిక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కారులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా ఎంజీఐటీ కాలేజీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ అని సమాచారం. గండిపేట్ లోని కాలేజీ నుంచి హైదరాబాద్ వైపు వెళుతుండగా ప్రమాదం జరిగింది. మితి మీరిన వేగమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో బాధితుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# నటుడు పోసానికి భారీ ఊరట

- బెయిల్ మంజూరు చేసిన కర్నూలు కోర్టు

**కర్నూలు,మార్చి11( వెలుతురు):**

నటుడు పోసాని కృష్ణ మురళికి భారీ ఊరట లభించింది. కర్నూలు జే ఎఫ్ సీఎం కోర్టు మేజిస్ట్రేట్ పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు చేశారు. మంగళవారం ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లను దూషించిన కేసులో పోసాని అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 2024, నవంబర్ 14వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఆదోని త్రీ టౌన్‌లో పోలీస్ స్టేషన్‌లో పోసానిపై జనసేన నేత రేణు వర్మ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో మార్చి 5వ తేదీ నుంచి పోసాని కర్నూలు జైలులో ఉన్నారు. సోమవారం పోసాని కస్టడీ పిటిషన్ ను మేజిస్ట్రేట్ డిస్మిస్ చేసింది. తాజాగా బెయిల్ మంజూరు చేసింది. . బెయిల్ పిటిషన్ పై సుదీర్ఘ వాదనల తరువాత నిన్న తీర్పు రిజర్వు చేసింది మేజిస్ట్రేట్. మరోవైపు ప్రభుత్వ న్యాయవాదులు బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకించారు. పోసానిని మరింత విచారించాల్సి ఉందని, దూషణల వెనుక ఎవరు ఉన్నారో తేలాల్సి ఉందని, కస్టడీకి ఇవ్వాలని పోలీసులు పిటిషన్ వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిన్ననే కస్టడీ పిటిషన్ డిస్మిస్ చేసింది.

# వైసిపి హయాంలో భారీగా భూ కుంభకోణాలు

- భూహక్కుల పునరుద్ధరణకు కేంద్రం చొరవ తీసుకోవాలి
- లోక్‌సభలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు



**న్యూఢిల్లీ,మార్చి11( వెలుతురు):**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా భూ కుంభకోణం చోటు చేసుకుందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు విమర్శించారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూ హక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం లోక్‌సభలో జీరో అవర్‌లో గత జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై ఆయన గళం విప్పి.. వాటిని ఎండగట్టారు. 40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్‌గా మార్చారని ఆరోపించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. అలాగే గత వైసీపీ పాలనలో.. కేంద్ర నిధుల దుర్వినియోగం పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన కోరారు. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్‌కు అనుమతి తెలపాలని కేంద్రానికి ఆయన కీలక సూచిన చేశారు. ఇక సరిహద్దు రాళ్లకు వైఎస్ జగన్ బొమ్మ వేయడం ద్వారా రూ.700 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. అలాగే అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సోదాహరణగా వివరించారు. మరోవైపు నకిలీ పత్రాలతో విశాఖ,తిరుపతి,చిత్తూరులో రూ.4,939కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారని విమర్శించారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2022లో మార్పులు చేయడం ద్వారా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన విధేయులకు వైసీపీ భూములు కట్టబెట్టిందని టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో చోటు చేసుకున్న పలు అక్రమాలపై కూటమి ప్రభుత్వం విచారణ జరుపుతోంది. అందులోభాగంగా ఇప్పటికే పలు అవినీతి, అక్రమాలపై బహిర్గతం చేసింది. ఇక గత ప్రభుత్వ పాలనలో భూ కుంభకోణాలు మాత్రం లెక్కకు మిక్కిలిగా జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అందులో పార్టీకి చెందిన పలువురు కీలక నేతల పేర్లు సైతం వెలుగులోకి వచ్చాయి. ఇక జగన్ పాలనలో మూడు రాజధానుల ప్రకటన చేసి.. మూడు ప్రాంతాల్లో అభివృద్ధి అంటూ కీలక ప్రకటన అయితే నాటి సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేశారు. ÷నీ వాటి కోసం ఆయన చేపట్టిన చర్యలు అయితే ఏమి లేవన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఉత్తరాంధ్రలో సైతం భారీగా భూములను ఆ పార్టీ నాయకులు ఆక్రమించుకొన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ తరహా ఆరోపణలు నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వలో జరిగిన భూ కుంభకోణాలను బట్టబయలు చేయాలంటూ శ్రీకృష్ణదేవరాయులు కేంద్రాన్ని కోరారు.

# ఆడుదాం ఆంధ్రాపై ఎసిబి విచారణ

- నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు




**అమరావతి,మార్చి11( వెలుతురు):**

వైసీపీ హయాంలో నిర్వహించినటువంటి ఆడుదాం ఆంధ్రాపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఎసిబి విచారణకు ఏపీ సర్కార్ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో జరిగిన అవకతవకలు, ఆరోపణలన్నింటిపై కూడా సమగ్ర విచారణ జరుగబోతోంది. ఏపీలో ఎన్నికలకు ముందు యువ ఓటర్లను టార్గెట్ చేస్తూ ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమం కింద దాదాపు రూ.119 కోట్లలో 45 రోజుల్లోనే ఖర్చు చేశారు. దీనికి సంబంధించి సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ప్రశ్నించగా.. దానికి క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కేవలం 45 రోజుల్లో రూ.119 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. కేవలం రూ.119 కోట్లే కాదు అంతకుమించి దీంతో కుంభకోణం జరిగిందిని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దాదాపు రూ.400 కోట్లకు పైగా కుంభకోణం జరిగిందని, కేవలం రూ.119 కోట్లకు సంబంధించి ఆడుదాం ఆంధ్ర ఖర్చు మాత్రమే కాదు జిల్లా ఫండ్స్ కూడా దీనికి పూర్తి స్థాయిలో ఖర్చు చేశారనే అనుమానాలను వ్యక్తం చేశారు. ఈ స్కామ్‌పై సమగ్రమైన విచారణ జరపించాలని ఎమ్మెల్యేలు గౌతు శిరీష, భూమా అఖిలప్రియ కోరారు. ÷ఖనిపై వెంటనే స్పందించిన సర్కార్ ఆడుదాం ఆంధ్రాలో అవకతవకలపై విచారణకు ఆదేశిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏసీబీ విచారణ చేసి ఆడుదాం ఆంధ్రాలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకునేలా సిఫారసు చేస్తారని సమాచారం. ఆడుదాం ఆంధ్రాలో అనే కార్యక్రమం పెట్టి భారీ ఎత్తు ఖర్చుల చేశారని, అంతే కాకుండా క్రీడాకారులను అపహాస్యం చేశారని, ఎన్నికలకు ముందు యువతను ప్రలోభపెట్టే విధంగా ఈ క్రీడా సంబరం నిర్వహించారని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ముగింపు కార్యక్రమానికి రెండు కోట్లు కేటాయించి.. తర్వాత ఆఖరి నిమిషానికి మరో మూడు కోట్లు పెంచినప్పటికీ కూడా ముఖ్యమంత్రి ఆ కార్యక్రమానికి హాజరుకాలేదని తెలుస్తోంది. వ్యవహారంలో కేవలం 45 రోజుల్లో విలువైన ప్రజాధనాన్ని పూర్తి స్థాయిలో దుర్వినియోగం చేశారని అనే అనుమానాలను శాసనసభలో సభ్యులు వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయి విచారణకు మంత్రి కూడా సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ఆడుదాం ఆంధ్రాలో భారీ ఎత్తున ఖర్చు చేశారని, కిట్ల రూపంలో నాశిరకమైన సరుకులను కొనుగోలు చేసి కమిషన్లు కొల్లగొట్టారనే అనుమానాలు ఉన్నాయి. అప్పట్లో మంత్రిగా పనిచేసిన రోజాపై కూడా అనేక అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో మొత్తం వ్యవహారంపై పూర్తిస్థాయిలో ఏసీబీ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏసీబీ రిపోర్టు వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

- దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి
- ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన



**న్యూయార్క్,మార్చి11( వెలుతురు):**

అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎస్అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇప్పటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది. వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నాయన్నారు. అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

## కన్నడ మంత్రికి రన్యారావుతో లింక్...

**బెంగళూరు, మార్చి 11, ( వెలుతురు)**



బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తూ నటి రన్యా రావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కర్ణాటక అసెంబ్లీలో రచ్చ రచ్చ జరిగింది. అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన నటి రన్యా రావు వెనుక ఉన్న మంత్రి ఎవరే విషయంపై తీవ్ర కలకలం రేగింది. ఆమె వెనుక ఉన్నది ఎవరో బహిర్గతం చేయాలంటూ సభలోని బీజేపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో కొద్ది సేపు తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. ఈ కేసు గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని హోంమంత్రి చెప్పడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మండిపడ్డారు. నటి రన్యా రావు కేసుకు సంబంధించి, బంగారం స్మగ్లింగ్ వెనుక ఉన్న మంత్రి ఎవరు? అని బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సభలో ప్రశ్న లేవనెత్తారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హోంమంత్రి పరమేశ్వర తనకు తెలియదని చెప్పడంతో ఒక్కసారిగా సభలో వివాదం చెలరేగింది.అయితే సభలో మంత్రి ఎవరో చెప్పకపోయినా.. బంగారం అక్రమ రవాణా వెనుక బడా నేత ఉన్నట్లు సమాచారం. ఆదివారం ఈ కేసు వెనుక మంత్రి ఉన్నారని బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం కూడా ఇదే అంశం సభలో లేవనెత్తడంతో గందరగోళం చోటు చేసుకుంది. అసెంబ్లీ జీరో అవర్ సందర్భంగా ఈ అంశాన్ని లేవనెత్తిన కర్కల బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, బంగారం అక్రమ రవాణాకు పోలీసులే ప్రోటోకాల్ ఇచ్చారని అనుమానం వ్యక్తం చేశారు. దీని వెనుక మంత్రి ఎవరో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. దీనిపై హోంమంత్రి పరమేశ్వర్ స్పందిస్తూ.. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని అన్నారు.ఈ కేసు గురించి మీకు ఎంత తెలుసో, తమకూ అంతే తెలుసని అన్నారు. ఆ మంత్రి ఎవరో సీబీఐ కనుక్కోవాలని ఆయన అన్నారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని సునీల్ కుమార్ దీన్ని మీరే సీబీఐకి ఇవ్వండి అని డిమాండ్ చేశారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి వెల్లడించారు. కానీ, బీజేపీ ఎమ్మెల్యే మాత్రం.. ఎవరినో రక్షించడానికి ఇదంతా జరుగుతుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పీకర్ ఖాదర్ జోక్యం చేసుకుని కేసు దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అయితే ఈ కేసులో రన్యా రావు వెనుక ఒక మంత్రి ఉండి బంగారం అక్రమ రవాణా చేయించారనే ఆరోపణలు కర్ణాటక ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. అలాగే బీజేపీ అంశాన్ని బలంగా పట్టుకుంది.

# సమంతతో మరోమారు నందిని మూవీ

స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రొడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ‌సినిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.








# దెబ్బకొట్టిన క్లైమాక్స్ సెంటిమెంట్

సూపర్ స్టార్ మహేష్ బాబుకి టాలీవుడ్‌లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. ఆయన సినిమాల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం మహేష్.. రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ సినిమా ఎలా ఉంటుంది, ఎన్ని సంచలనాలు సృష్టిస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు. అయితే తాజాగా మహేష్ మూవీ క్లైమాక్స్‌లకి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది. మహేష్ బాబు నటించిన బాబీ సినిమా కోసం రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. ఇప్పటి జనరేషన్ వాళ్లకి ఈ విషయం తెలియదు. మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ జంటగా శోభన్ దర్శకత్వంలో 2002లో బాబి సినిమా రూపొందింది. సినిమా మహేష్ నటించిన తొలి లవ్ స్టోరీ మూవీ కాగా, ఈ సినిమాకి మణిశర్మ మ్యూజిక్ అందించారు. ప్రకాష్ రాజ్, రఘువరన్, బ్రహ్మానందం, సునీల్, రవిబాబు ఇలా భారీ కాస్టింగ్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు.'టక్కరి దొంగ ' లాంటి కౌబాయ్ మూవీ తరువాత మహేష్ నుండి వచ్చిన ఈ మూవీపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయ్యాక ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారు. అందుకు కారణం క్లైమాక్స్ లో మొత్తం అందరూ చనిపోతారు. హీరో మహేష్ బాబు, హీరోయిన్ ఆర్తి అగర్వాల్ కూడా పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో సినిమా ఎండ్ అయిపోతోంది. అయితే ఇది మహేష్ ఫ్యాన్స్‌ని నిరాశకు చేసింది. పెద్ద గొడవ చేశారు. సెకండ్ షో సమయానికి డిజాస్టర్ అన్నారు. దాంతో ప్రొడక్షన్ టీం హడావుడిగా మరో చిన్న సీన్ షూట్ చేసి క్లైమాక్స్ మార్చేశారు. దాని ప్రకారం సినిమాలో ఆర్తి అగర్వాల్ తండ్రి ప్రకాష్ రాజ్ వచ్చి పోలీస్ కాల్పుల్లో గాయపడిన మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ ని హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్టు చూపిస్తారు. ఇక చివరికి ఇద్దరికి పెళ్లి చేసి శుభం కార్డ్ వేస్తారు. అలా చేసిన కూడా సినిమా రిజల్ట్ మారలేదు. ఈ సినిమా రిలీజ్ అయిన మూడు నెలల గ్యాప్‌లో ఒక్కడు చిత్రం రిలీజ్ అయి మహేష్ కెరియర్‌ని పూర్తిగా మార్చి వేసింది. ఫ్యాన్స్ కు 'ఒక్కడు ' ఫుల్ మీల్స్ పెట్టేసింది. ఆ సక్సెస్ తో 'బాబీ ' గాయాన్ని మర్చిపోయారు ప్రిన్స్ అభిమానులు.




# రికార్డులు సృష్టిస్తున్న ఛావా


### బాహుబలి-2 కలెక్షన్లను అధిగమించి వసూళ్లు

విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియేటర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్టులు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.

# ఒడిషాలో నటి ప్రియాంక

### రాజమౌళి సినిమాపై సర్వత్రా చర్చలు

ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్ బాబు, రాజమౌళి సినిమా ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు.షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పుడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమాలోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



# మళ్లీ నటించేందుకు సిద్దంగా నటి రంభ

అలనాటి నటి రంభ మరోమారు అలరించేందుకు సిద్దమయ్యారు. త్వరలోనే తెరంగేట్రం చేసేందుకు రెడీగా ఉన్నారు. 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. 'రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను' అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.



# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న ఆపరేషన్

- రోబోలను రంగంలోకి దింపిన అధికారులు



**నాగర్‌కర్నూలు,మార్చి11( వెలుతురు):**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ 18వ రోజు కొనసాగుతుంది. మంగళవారం రోబోలతో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికే టన్నెల్‌లోకి అన్వీ రోబో బృందం వెళ్లింది. డేంజర్ జోన్‌లో రోబోలతో తవ్వే ప్రయత్నం చేశారు. క్యాడవర్ డాగ్స్ గుర్తించిన రెండు చోట్ల తవ్వకాలు మొదలు పెట్టారు. కాగా.. సాయంత్రానికి రెండు మృతదేహాలు వెలికితీసే అవకాశం ఉంది. కేరళకు చెందిన క్యాడవర్ శునకాలు మృతదేహాల ఆనవాళ్లు పసిగట్టాయి. దాంతో ఆ ప్రాంతంలో తవ్వితే ఒకరి మృతదేహం బయటకు తీశారు. అతి కష్టం మీద మరో ఐదడుగులు తవ్వారు. ఇంజనీర్ ఆచూకీని కనుగొన్న ప్రాంతానికి కొంచెం అటు ఇటుగా మరో ముగ్గురు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. మరో ఇద్దరి జాడ లభించే అవకాశం ఉంది. మిగిలిన వారు సొరంగం చిట్ట చివరి భాగం దగ్గర టీబీఎం కట్టర్ సమీపంలో చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం టన్నెల్‌లో టీబీఎం మిషన్ కట్టింగ్, డీ వాటరింగ్ కొనసాగుతుంది.శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ సమయంలో 8 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్ , క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అక్కడ తవ్వకాలు చేపట్టారు అధికారులు. ఆదివారం నాడు డీ2 ప్రాంతంలో తవ్వకాలు జరిపిన రెస్క్యూ టీమ్స్ ఓ ఇంజనీర్ మృతదేహాన్ని వెలికితీశాయి. రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ (÷ఃఓ) కట్టింగ్, నీటి తొలగింపు పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమాత్రం అలసిపోకుండా, బృందాలు ఎప్పటికప్పుడు తమపనిని చురుకుగా కొనసాగిస్తున్నారు. ఎన్డీఆర్ఎఫ్ , రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# శ్రీచైతన్య కాలేజీల్లో కొనసాగుతున్న దాడులు

- 5కోట్ల నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు




**హైదరాబాద్,మార్చి10( వెలుతురు):**
శ్రీచైతన్య కాలేజీల్లో ఐటీ సోదాలు వరుసగా రెండోరోజూ కొనసాగాయి. మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు రూ.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎపి, తెలంగాణతో పాటు 10 ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. అడ్మిషన్లు, ట్యూషన్ ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. లావాదేవీల సాఫ్ట్‌వేర్‌ను ఐటీ అధికారులు పరిశీలించారు. శ్రీచైతన్య కాలేజీల ట్యాక్స్ చెల్లింపులపై ఐటీ ఆరా తీస్తోంది. 2020లోనూ శ్రీచైతన్య కాలేజీలపై ఐటీ సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. గతంలోనూ రూ.11 కోట్లు స్వాధీనం చేసుకున్నవిషయం విదితమే. దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయాలపై ఐటీ అధికారులు దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, ముంబై సహా పలు ప్రాంతాల్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్పొరేట్ కార్యాలయాలపై ఒక్కసారిగా దాడులు చేపట్టారు. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ రశీదులు ఇవ్వకుండా పెద్దఎత్తున ట్యాక్స్ ఎగ్గొడుతున్నట్లు సోదాల్లో అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ముందుగా హైదరాబాద్ మాదాపూర్‌లోని ప్రధాన కార్యాలయంలో సోదాలు నిర్వహించిన అధికారులు అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న శ్రీచైతన్య కార్పొరేట్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ సోదాల్లోనూ పెద్దమొత్తంలో అక్రమ లావాదేవీలు గుర్తించినట్లు తెలుస్తోంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి నేరుగా నగదు తీసుకునేందుకు ఒక సాఫ్ట్వేర్.. అలాగే ప్రభుత్వానికి కట్టే ట్యాక్స్ కోసం మరో సాఫ్ట్వేర్ ఏర్పాటు చేసుకున్నట్లు ఐటీ అధికారులు నిర్ధారించారు.

# రెండు బైక్‌లను ఢీకొన్న కర్నాటక బస్సు

- ఐదుగురు వ్యక్తుల దుర్మరణం

**కర్నూలు,మార్చి11( వెలుతురు):**
కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదోని మండలం జాలిమంచి వద్ద కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్‌లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్పగళ్ గ్రామానికి చెందిన వీరన్న (25), ఆదిలక్ష్మి (20) ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరి వెనుక కర్ణాటకకు చెందిన దేవరాజు, నాగరత్న, హేమాద్రి మరో బైక్‌పై వెళ్తున్నారు. ఈ రెండు ద్విచక్రవాహనాలను కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వీరన్న, ఆదిలక్ష్మి, దేవరాజు, నాగరత్న అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలతో ఉన్న హేమాద్రిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. సంఘటన స్థలాన్ని ఆదోని డీఎస్పీ పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదవార్త తెలిసిన వెంటనే మంత్రి ఫరూక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి

- రాజధాని నిర్మాణం కోసం వివిధ మార్గాల ద్వారా నిధులు
- గతంలో 30వేల ఎకరాలు కావాలన్న జగన్ అమరవాతిని నిర్లక్ష్యం చేశారు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి నారాయణ వెల్లడి



**అమరావతి,మార్చి11( వెలుతురు):**
ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంపై పురపాలకశాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు ఖర్చవుతుందని.. వచ్చే మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాజీ సీఎం జగన్.. ఆ తర్వాత ప్లేట్ ఫిరాయించారని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు, భూములు అమ్మడం, లీజుల ద్వారా నిధులు సేకరిస్తామని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు, భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ ఫ్రాస్టక్చర్,ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నామని.. బహుళ పక్ష ఏజెన్సీలు, బ్యాంకుల నుండి లోన్?లు, కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరిస్తున్నామని తెలిపారు. రైతులకు అభివృద్ధి చేసిన ఎ÷-లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ పక్రియలో జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు భూమిని రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని.. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని సీఎం ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేశారని పేర్కొన్నారు. రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని వివరణ ఇచ్చారు.కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుంది. హడ్కో నుంచి రూ.11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుంది. కేంద్రం గ్రాంట్ కింద మరో రూ.1560 కోట్లు ఇస్తుంది. అమరావతి లోపల భూములు అమ్మడం, లీజు ద్వారా అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్?లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో వెల్లడించారు. అమరావతిలో 106 ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్దంగా ఉన్నాయని చెప్పారు. టెండర్ల పక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తాం.. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో.. మిగతావి రెండేళ్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు. కానీ ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని ఏర్పాటు చేయలేదు మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాజధానికి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు. శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ -5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారని మండిపడ్డారు. వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం.. వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామని స్పష్టం చేశారు. గత అయిదేళ్ల పరిణామాల వల్ల కొందరు వెనెక్కి వెళ్లారని తెలిపారు. 31 ఆర్గనైజేషన్‌లకు 629.3 ఎకరాలకు అంగీకారం తెలిపామన్నారు. 13 సంస్థలకు ఇచ్చిన భూములు రద్దు చేశామన్నారు. 1280 ఎల్‌పీఎస్ రోడ్లకు టెండర్లు పిలిచామన్నారు. కొండవీటి వాగు, వాగు గ్రావిటీ కెనాల్‌లకు టెండర్లు పిలిచామన్నారు. మొత్తం 73 వర్కులకు రూ.64,721 కోట్లు ఎస్టిమేషన్ వేశామని... వీటిలో 62 పనులను టెండర్లు అయిపోయాయని చెప్పారు. గత ముఖ్యమంత్రి 50 వేల మందికి సెంటు లెక్కన ఇచ్చారన్నారు. వారికి ప్రత్యామ్నాయ స్థలం ఇచ్చి ఆ భూమిని కూడా తీసుకుంటామని మంత్రి నారాయణ సభలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం అరాచక పాలనలో అమరావతి నిర్వీర్యం ఒక భాగమని సుజనాచౌదరి అన్నారు. భారత రాజ్యాంగాన్ని గత ప్రభుత్వం తుంగలోతొక్కిందని ఫైర్ అయ్యారు. ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాపిటల్‌ను సెలెక్ట్ చేశారని.. రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో తెలంగాణకు హైదరాబాద్‌ను.. ఏపీకి ఎలె÷-టకెడ్ గవర్నమెంట్ క్యాపిటల్‌ను నిర్ణయించుకోవచ్చని చెప్పారన్నారు. క్యాపిటల్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు. ఈ క్యాపిటల్ విషయంలో జగన్ చేసిన అరాచకానికి ఎవరు బాధ్యులో కూడా తేల్చాలన్నారు. అసలు క్యాపిటల్ విషయంలో చట్టాన్ని మార్చాలంటే లీగల్,, ÷నాన్స్ క్లియరెన్స్ ఎవరు ఇచ్చారని... క్యాబినెట్‌కు ఎవరు పెట్టారని అడిగారు. కోట్లాది రూపాయలు లాయర్లకు ఈ విషయంలో ఎవరు ఖర్చుపెట్టారని ప్రశ్నించారు. అమరావతి విషయంలో కాస్తా ఎమోషన్ అయ్యి న్యాయవాదులతో ఇక్కడ అన్యాయం జరుగుతోంది అని చెప్పానని.. మూడు పంటలు వచ్చే భూమిని సీఎం చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో రైతులు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా అమరావతి రైతులు పోరాడేటప్పుడు ఒక అంగుళం కూడా కదిలించలేరని చెప్పానని తెలిపారు. నాకు 600 ఎకరాలు ఉన్నాయని నోటీసు ఇచ్చారు. అయితే నాకు, నా కుటుంబానికి ఇక్కడ అంగుళం కూడా లేదు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి కారణం ఎవ్వరో తెల్చాలి' అని కోరారు. సీఆర్డీఏ చట్టంలో చేయాల్సిన పనులు చేశారా లేదా ... రాజ్యాంగాన్ని వయలేట్ చేశారన్నారు. రైతులను పెయిడ్ ఆర్టిస్టులు అని హింసించారని.. అలాంటి వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. 2013 రివైజ్డ్ ల్యాండ్ అక్విజేషన్ కోసం కొన్ని వేల కోట్లు ఇవ్వాల్సి వచ్చేదన్నారు. అందుకే రైతులకు న్యాయం చేయాలంటే సీఆర్డీఏ చట్టాన్ని, రేరా చట్టం పరిధిలోకి తేవాలన్నారు. నాన్ రివెన్యూ ఇన్కం వస్తే తప్ప రాష్ట్రం ముందుకు వెళ్లలేదని...హ్యాబిటేషన్‌ను పెంచి యుటిలైజేషన్ పెంచకపోతే ఎలా అని ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రశ్నించారు.

# నిజామాబాద్ మార్కెట్‌కు పోటెత్తిన పసుపు

- గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని రైతుల ఆందోళన
- 500 తగ్గించి కొనుగోలుకు వ్యాపారుల మెలిక
- చేసేది లేక ఆమోదించిన రైతులు



**నిజామాబాద్,మార్చి10( వెలుతురు):**
నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది. కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చల ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు. దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు. పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పు పట్టారు. వ్యాపారులు, మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. వరుసగా రెండోరోజూ మంగళవారం ఆందోళనకు దిగారు. పసుపు బోర్డు వచ్చినా లాభం లేకుండా పోయిందని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు. దిక్కుతోచని పరిస్థితుల్లో వ్యాపారులు చెప్పిన రేటుకు పసుపు విక్రయించి కన్నీటితో తిరిగి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో వందల కుప్పల పసుపు ఉన్నప్పటికీ కేవలం ఒకటి, రెండు కుప్పలను పరిశీలిస్తున్నారని, పూర్తిస్థాయిలో పసుపు పరిశీలించకుండానే నాణ్యత లేదని వంకతో కొనడానికి ఎవరు ముందుకు రావట్లేదని అన్నారు.

# ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

- పిల్లలు ఇద్దరిని చంపి దంపుతుల ఉరి
- హైదరాబాద్ హబ్సీగుడాలో ఘటన



**హైదరాబాద్,మార్చి11( వెలుతురు):**
అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని, మధుమేహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు. కల్వకుర్తి లో విషాదచాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# పత్రికలకు ప్రకటనల్లో నిధుల దుర్వినియోగం

***అక్రమ చెల్లింపులపై విచారణకు మంత్రి పార్థసారథి హామీ***

**అమరావతి,మార్చి11( వెలుతురు):**
గత ఐదేళ్లలో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆరోపించారు. సాక్షి పత్రికకు రూ.400 కోట్లు ప్రకటనల రూపంలో అప్పనంగా చెల్లించారని చెప్పారు. వార్తా పత్రికల్లో ప్రభుత్వ ప్రకటనలపై ఏపీ శాసన మండలిలో ఛైర్మన్ మోషేనురాజు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. తెదేపా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ దీనిపై విచారణకు సభాసంఘం వేయాలని మండలి ఛైర్మన్‌ను ఆయన కోరారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ఆ పత్రిక కొనుగోలు కోసం గత ప్రభుత్వం వాలంటీర్లకు రూ.200 చొప్పున చెల్లించిందని చెప్పారు. అక్రమంగా జరిగిన ఈ చెల్లింపులపై విచారణ చేపడతామని.. సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. మరోవైపు వరద బాధితులకు ఆర్థిక సాయంపై మండలిలో చర్చ జరిగింది. ప్రభుత్వానికి వైకాపా అధ్యక్షుడు జగన్ రూ.కోటి విరాళం ఇచ్చారని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొనగా.. మంత్రి పార్థసారథి స్పందించారు. జగన్ ప్రభుత్వానికి విరాళం ఇవ్వలేదని తెలిపారు. దీనిపై విచారణకు కమిటీ వేసేందుకు సిద్ధమని హోంమంత్రి అనిత ప్రకటించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com